Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు The people's Verdict తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly
సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను
వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్‌సి ఇన్‌చార్జిలు •మండల రిపోర్టర్లు
అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 284 | హైదరాబాద్ | గురువారం 27 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR




## నేపాల్ ప్రధాని బాలెన్ షాతో మాట్లాడిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, ఆగస్టు 26 (ప్రజాతీర్పు)

నేపాల్‌లోని భోటే కోషి నదిలో ఆకస్మికంగా సంభవించిన వరద ప్రవాహంపై నేపాల్ ప్రధానమంత్రి బాలెన్ షాతో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు. పొరుగు దేశంలో సంభవించిన వినాశకరమైన వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుబాలకు ఆయన తన సంతాపాన్ని తెలియ జేశారు. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో నేపాల్‌కు సాధ్యమైనంత

-2వ పేజీలో



నేపాల్

# జల విలయం

## టిబెట్‌లో భూకంపం.. రిక్టర్ స్కేలుపై 4.4 తీవ్రత

- నేపాల్‌లోని భోటెకోషి, లొహాండే నదుల్లోకి ఆకస్మిక వరదలు
- దిగువ గ్రామాలన్నీ జలమయం.. కొట్టుకుపోయి 157 మంది మృతి
- మొత్తంగా 384 మంది టూరిస్టులు గల్లంతు
- వీరిలో105 మంది భారతీయులు, 18 మంది విదేశీయులు
- రంగంలోకి నేపాల్ సైన్యంతోపాటు భారత ఎయిర్‌ఫోర్స్
- ఎలాంటి సహాయం అందించేందుకైనా సిద్ధమని భరోసా
- భారత్ నుంచి ఖాట్మాండుకు ప్రత్యేక విమానాల్లో అత్యవసర సామగ్రి

-2లో

# 'చే'జారిపోతోందా?

## కాంగ్రెస్‌ను గాడిలో పెట్టేదెవరు?

- మీనాక్షి ప్లానింగ్ పని చేయడం లేదా?
- గీతదాటినా.. మెతకవైఖరి ఎందుకో?
- నివేదికలు పంపడానికే ఇన్‌చార్జి
- కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిందేనా?



తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పరిస్థితి కరవమంటే కప్పకోపం.. విడవమంటే పాముకు కోపం అన్నచందంగా మారింది. పార్టీ నేతలు చెబుతున్నట్లుగానే మరీ మితిమీరిపోయిన అంతర్గత ప్రజాస్వామ్యాన్ని కట్టడి చేయడంలో అధిష్ఠానం విఫలం అవుతోంది. పదేపదే గీత దాటుతున్న వారిని ఏం చేయలేని స్థితిలో పార్టీ నేతలు ఉన్నారా అన్న చర్చ జరుగుతోంది. ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో అసలు కాంగ్రెస్ పార్టీని గాడిలో పెట్టడం సాధ్యమేనా అన్న.. ఎవరికి వారు కాళ్ల లాక్కునే పనిలో వచ్చే ఎన్నికల్లో అధికారాన్ని మరొకరికి బంగారు పళ్లెంలో పెట్టి అందిసారా? అందివచ్చిన అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోలేకపోతున్నారా అన్న ప్రశ్నలూ ఉదయిస్తున్నాయి.

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ముఖ్యంగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ వల్ల కూడా నేతల మధ్య సమన్వయం కుదర్చడం సాధ్యం కావడం లేదా అన్న చర్చ జరుగుతోంది.

### అప్పట్లో అలా..

తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్‌ను ఏఐసీసీ నియమించినప్పుడు.. అధికారంలో ఉన్న పార్టీలో చెలరేగుతున్న ఆధిపత్య పోరును, అసమ్మతులను ఆమె అరికడతారని అధిష్టానం, పార్టీ కేడర్ భావించాయి. రాహుల్ గాంధీ బృందంలో అత్యంత కీలక సభ్యురాలిగా, సాదాసీదా జీవితం గడిపే అవినీతి రహిత నాయకురాలిగా ఆమెకున్న గుర్తింపు తెలంగాణలోని ముఠా రాజకీయాలను గాడిలో పెడుతుందని భావించారు. కానీ, తెలంగాణ నాయకుల ముందు అవేవీ పని చేయడం లేదని తెలుస్తోంది. కొత్త కాంగ్రెస్, పాత కాంగ్రెస్ మధ్య వ్యత్యాసాలను ప్రాథమిక దశలోనే పరిష్కరించడంలో మీనాక్షి నటరాజన్ వైఖరి అత్యంత మెతకగా ఉందనే అభిప్రాయం బలపడింది. విమర్శలు, వివాదాలు రచ్చకెక్కిన ప్రతిసారీ సమీక్షలు, అంతర్గత చర్చలు లేదా కమిటీల పేరుతో సమయాన్ని గడపడమే తప్ప .. పార్టీ క్రమశిక్షణను దాటిన బడా నేతలపై కఠిన చర్యలు తీసుకునే సాహసం ఆమె చేయలేకపోయారు. దీనివల్ల అసమ్మతి నేతలకు ఏఐసీసీ పట్ల భయం లేకుండా పోయిందనే టాక్ వినిపిస్తోంది.

### సమన్వయలోపం..

తెలంగాణ కాంగ్రెస్‌లో సీఎం రేవంత్ రెడ్డికి ఉన్న పట్టు, అదే సమయంలో కేబినెట్ మంత్రులు, పాత తరం కాంగ్రెస్ నేతల నుంచి ఎదురవుతున్న తీవ్ర వ్యతిరేకతను సమన్వయం చేయడంలో ఇన్‌ఛార్జ్ వ్యవస్థ విఫలమైంది. ఒకవైపు మంత్రుల మధ్య అంతర్గత పోరు, కొండా సురేఖ ఎపిసోడ్ వంటి ఘటనలు మీడియా ముందుకు వచ్చి పార్టీ ప్రతిష్టను దిగజార్చుతున్నా.. కేవలం అధిష్టానానికి నివేదికలు పంపడానికే ఇన్‌ఛార్జ్ పరిమితమయ్యారనే కామెంట్లు వస్తున్నాయి. ఈ అంతర్గత బలహీనతల నడుమ, మధ్యప్రదేశ్‌లో

-2వ పేజీలో



## రాహుల్ x కంగనా

### వాణిజ్య ప్రకటనలో నటి కృతి వస్త్రధారణపై దుమారం

- రాఖీ పండుగ యాడ్‌లో అలాంటి వస్త్రధారణేంటి? : బీజేపీ ఎంపీ కంగనా
- కృతి దుస్తుల ఎంపిక శోచనీయమంటూ వ్యాఖ్యలు
- కంగనా పోస్టుపై రాహుల్ అభ్యంతరం
- దుస్తుల ఎంపిక మహిళల వ్యక్తిగత చాయిస్ అంటూ కౌంటర్
- రాహుల్ వ్యాఖ్యలపై కంగనా రీ కౌంటర్

న్యూఢిల్లీ, ఆగస్టు 26 (ప్రజాతీర్పు)

బాలీవుడ్ నటి కృతి సనన్ తాజాగా నటించిన ఓ ఆభరణాల వాణిజ్య ప్రకటన ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవవారం విడుదలైన ఈ ప్రకటనపై మిశ్రమ స్పందనలు వ్యక్తమయ్యాయి. ఆ ప్రకటనలో కృతి సనన్ వస్త్రధారణపై

-2వ పేజీలో



## గ్రామాల నుంచి ఒలింపిక్స్ దాకా!

### రాష్ట్రంలో క్రీడాకారులను తీర్చిదిద్దడమే లక్ష్యం

- కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ అవగాహన ఒప్పందం
- 2036 ఒలింపిక్స్‌లో పతకాలు సాధించేలా ప్రోత్సాహం
- 'ఎక్స్'లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

-2లో



## 7న జలవివాదాల కమిటీ భేటీ

### సీడబ్ల్యూసీ చైర్మన్ అధ్యక్షతన ఢిల్లీలో సమావేశం

హాజరుకానున్న ఏపీ, తెలంగాణ అధికారులు, ఇంజనీర్లు

హైదరాబాద్, ఆగస్టు 26 (ప్రజాతీర్పు)

ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా, గోదావరి జల వివాదాల పరిష్కారానికి కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) చైర్మన్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ రెండో సమావేశం సెప్టెంబర్ 7న న్యూఢిల్లీలో జరగనుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన గతేడాది జూలై 16న ఢిల్లీలో తెలంగాణ, ఏపీ సీఎంలతో నిర్వహించిన సమావేశంలో సంప్రదింపుల ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవడానికి ఓ కమిటీ ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయం తీసుకోగా, కమిటీ తొలి సమావేశం గత జనవరి 30న జరిగింది. తదుపరి సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలతో ఎజెండాను ప్రతిపాదించాలని రెండు రాష్ట్రాలకు ఆ సమావేశంలో సీడబ్ల్యూసీ చైర్మన్ సూచించారు. పోలవరంబనకచర్ల/నల్లమల్లసాగర్ ప్రాజెక్టుపై

-2వ పేజీలో

# ఘోర రోడ్డు ప్రమాదం

## ఆరుగురు దుర్మరణం.. 15 మందికి తీవ్ర గాయాలు

- ప్రమాదానికి గురైన ట్రాలీ లారీని ఢీకొట్టిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు
- తెలంగాణలోని సూర్యాపేట జిల్లా కోదాడ సమీపంలో దుర్ఘటన
- మృతులందరిదీ ఉమ్మడి కృష్ణా జిల్లా
- మృతులలో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు



విజయవాడ, ఆగస్టు 26 (ప్రజాతీర్పు)

హైదరాబాద్‌విజయవాడ జాతీయ రహదారి మరో సారి రక్తసిక్తమైంది. బుధవారం తెల్లవారుజామున తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దోరకుంట సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురై సగం రోడ్డుమీద, సగం డివైడర్‌పై ఆగిపోయిన ట్రాలీ లారీని గమనించని ప్రైవేట్ ట్రావెల్స్ బస్‌డ్రైవర్ వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మరో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్

-2వ పేజీలో



## భూభారతి మంత్రులకు వజ్రాల పారతి

### నిషేధిత భూమిపై కాంగ్రెస్ శ్వేతపత్రం విడుదల చేయాలి

- ఇందులో ఎవరి కుట్ర ఉందో సీఎం చెప్పాలి
- ప్రతినెలా రాహుల్‌కు రూ.200 కోట్ల ముడుపులు
- అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణకు ఆదేశించాలి
- పొంగులేటి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి: ఏలేటి

-2లో

# ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)



బస్సు 42 మంది ప్రయాణికులతో మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో హైదరాబాద్ నుంచి ఏలూరుకు బయలుదేరింది. తెల్లవారుజామున 3 గంటల సమయంలో సూర్యాపేట సమీపంలోని చార్జింగ్ స్టేషన్ వద్ద ఆపి బస్సు చార్జింగ్ పెట్టుకున్నారు. ఈ సమయంలో మొదటి డ్రైవర్ డ్యూటీ దిగి రెండో డ్రైవర్‌కు బస్సు అప్పగించాడు. హైదురాబాద్ నుంచి విజయువాడవైపు ఐరన్ పిల్లర్లలోడ్‌తో వెళ్తున్న ట్రాలీ లారీ బుధువారం తెల్లవారు జామున 4 గంటలకు కోదాడ శివారులో అదుపుతప్పి డివైడర్‌పైకి సగం వెళ్లి ఆగింది. ఆ తర్వాత 48 నిమిషాలకు కోదాడ శివారుకు చేరుకున్న బస్సు డ్రైవర్ ట్రాలీ లారీని గమనించకుండా వెనుకువైపు నుంచి వేగంగా ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ట్రాలీ లారీలో ఉన్న ఐరన్ పిల్లర్లు బస్సులోకి చొచ్చుకురావడంతో బస్సు కుడివైపు భాగం పూర్తిగా దెబ్బతిని డ్రైవర్ సీటు వెనుక సీట్లులో ఉన్న యాసారపు చిన్ని(32), బొల్లిపోగు మేరీ జ్యోత్స్న (29), సూరవరపు షకీనా(24), చెన్నకేశువుల నాగేంద్ర బాబు(31), పడికిటి లక్ష్మీతేజ (30), కొండూరు భావన వర్ష(23) అక్కడిక్కడే మృతిచెందారు. మరో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, కోదాడ రూరల్ ఇన్‌చార్జ్ సీఐ రామకృష్ణారెడ్డి, పలువురు ఎస్సైలు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను బయటకు తీసి క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాద విషయం తెలుసుకున్న సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ, కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఘటనాస్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. కోదాడ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోదాడ దాటిన తరువాత కిలోమీటరు దూరంలో ఇనుప పిల్లర్ల లోడ్‌తో వెళుతున్న ట్రాలీ లారీ బుధవారం తెల్లవారుజామున 4గంటల సమయంలో ప్రమాదానికి గురై డివైడర్‌మీదకు దూసుకెళ్లింది. సగం టైర్లు రోడ్డుమీద, సగంటైర్లు డివైడర్‌పై ఉన్నాయి. లారీ డ్రైవర్ ఎలాంటి హెచ్చరిక బోర్డులూ పెట్టకపోవడంతో ఈ ఘోరం జరిగింది. ఈ ప్రమాదం జరగడానికి అరగంట ముందే మరో ప్రైవేట్ ట్రావెల్స్ బస్ కూడా ట్రాలీ లారీని ఢీకొట్టబోయి తృటిలో తప్పించుకుంది. ఆ బస్సుకు స్వల్పంగా గీతలు పడ్డాయి.

ఆ బస్సు డ్రైవర్ తన బస్సును పక్కకు ఆపి ట్రాలీ లారీ వద్దకు వచ్చి డ్రైవర్‌ను తీవ్రంగా హెచ్చరించినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. వెంటనే హెచ్చరిక బోర్డులు పెట్టాలని గట్టిగా చెప్పి వెళ్లిపోయినట్టు సమాచారం. ఆ బస్సు వెళ్లిన 15 నిమిషాల్లోనే ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన బస్సు డ్రైవర్‌తో పాటు లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బస్సులో ఇరుక్కుపోయిన మృతదేహాలను పోలీసులు అతికష్టంమీద వెలికితీశారు. కోదాడ వైద్యశాలకు తరలించారు. పోస్ట్ మార్టం నిర్వహించి మృతదేహాలను బంధువులకు అప్పగించారు. మృతి చెందిన ఆరుగురిది ఉమ్మడి కృష్ణా జిల్లా. వీరిలో యాసరపు చిన్ని, భావనవర్ష, షకీనా మినహా మిగిలిన ముగ్గురూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే. షకీనా కూడా సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇంటుర్వ్యూకు వెళ్లి తిరిగి వస్తూ మృత్యుఒడికి చేరారు.

### క్షతగాత్రుల వివరాలు

‘ విజయవాడకు చెందిన యాసరపు సుధాకర్, కేతు రమణమ్మ, ఆదిలాబాద్‌కు చెందిన రాథోడ్ విశాల్‌లకు గాయాలు కావడంతో వారు కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు, ఉన్నం యశ్వంత్ సూర్యాపేట ఏరియా వైద్యశాలలో చికిత్సపొందుతున్నాడు.

‘ తాడేపల్లిగూడెంకు చెందిన పెద్దోజు భవానీకి తీవ్రగాయాలు కావడంతో ఆమెను ఖమ్మంలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

‘ విజయవాడకు చెందిన గరికపాటి మనోహర్, ఏలూరుకు చెందిన బండి చందన, సాయిల అనిల్‌కుమార్, సుంకర విజయలక్ష్మి, కరిషపోగు వంశీ, ఆకుల నవీన్‌కుమార్, జి.వి. ధృవకుమార్, ఎం.జేసన్‌కుమార్ విజయవాడలోని పలు ఆస్పత్రులలో చికిత్స పొందుతున్నారు. రేపల్లి వేదవ్యాస్ ఏలూరు ఆంధ్ర వైద్యశాలలో చికిత్సపొందుతున్నాడు. గాయపడిన వారిలో వరంగల్‌కు చెందిన జి.అవినాష్ ఉండగా.. ఆయన ఎక్కడ చికిత్సపొందుతున్నాడన్న వివరాలు తెలియరాలేదు.

# జల విలయం

న్యూఢిల్లీ, ఆగస్టు 26 (ప్రజాతీర్పు)

నేపాల్(చీవజూఖశ్రీ)లో జల ప్రళయం సంభవించింది. వరద బీభత్సం(Flood Devastation) సృష్టించింది. హిమాలయ ప్రాంతమైన టిబెట్(ు౧ఱవ్‌)లోని గోసైన్‌కుండ్ ప్రాంతంలో బుధవారం ఉదయం భూకంపం సంభవించి మంచుచరియలు విరిగిపడ్డాయి. రిక్టర్ స్కేల్(Richter scale)పై 404 తీవ్రత వచ్చిన ఈ భూకంపం కారణంగా హిమా నదీనదాలు కరిగి నేపాల్‌లోని భోటెకోషి, లోహండే వంటి నదుల్లోకి ఆకస్మికంగా భారీగా వరద వచ్చి చేరింది. వరదల్లో గల్లంతై 157 మంది ప్రాణాలు కోల్పోయారు. గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోయాయి. వేలాది ఇళ్లు కొట్టుకుపోయాయి. వందలాది భవనాలు నేలమట్టమయ్యాయి. ప్రధాన రహదారులు(మీఖఱఅ తీశీుం), వంతెనలు(దీతీఱస్త్రవం) తీవ్రంగా దెబ్బతిన్నాయి. జనజీవనం పూర్తిగా స్తంభించింది. వరద ప్రభావిత ప్రాంత ప్రజలు కట్టుబట్టలతో బయటకు వచ్చారు. ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని బిక్కుబిక్కుమంటున్నారు. దేశవ్యాప్తంగా ఆస్తి నష్టం భారీగా సంభవించింది. కోట్లాది రూపాయల విలువైన ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి. భూకంప(జుఖతీ్త్రనఖుఎవ) తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.4 తీవ్రత నమోదైందని ఆ దేశ జియాలజికల్ సర్వే వెల్లడించింది. రసువా, ధాదింగ్, నువాకోట్ జిల్లాల్లో విపత్తు తీవ్రంగా కనిపిస్తున్నది. నేపాల్ పర్యాటక బోర్డు ప్రకటించిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా అ84 మంది టూరిస్టులు గల్లంతయ్యారు. గల్లంతైన వారిలో భారతీయులు 105 మంది. వీరంతా 1ట టూరిస్ట్ ఏజెన్సీలు లేదా ట్రావెల్స్ ఆపరేట్ సంస్థల ద్వారా నేపాల్ పర్యటనకు వెళ్లారు. అలాగే, గల్లంతైన వారిలో విదేశీయులు 18 మంది. విదేశీయులంతా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, యూఎస్, ఇంగ్లాండ్, నెదర్లాండ్‌కు చెందిన వారు. గల్లంతైన వారిలో ఫ్త్రశ్రీ మంది స్థానిక పోలీస్ సిబ్బంది, కొందరు నేపాలీలూ ఉన్నారు. వరదల నేపథ్యంలో నేపాల్ ప్రభుత్వం హైఅలెర్ట్ ప్రకటించింది. వరద ప్రభావిత ప్రాంతాలకు ఆర్మీ హెలికాప్టర్లలో భారీగా రెస్క్యూసిబ్బందిని తరలించింది. గల్లంతైన టూరిస్టుల వివరాలు సేకరించేందుకు అక్కడి యంత్రాంగం ట్రావెల్ ఏజెన్సీలను సంప్రదించి వివరాలు సేకరిస్తున్నది. గల్లంతైన వారిలో కైలాస మానస సరోవర యాత్రకు వెళ్లిన వారే ఎక్కువ అని అంచనా వేస్తున్నది. వరద ప్రభావిత ప్రాంతాలలో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతున్నది. నేపాల్ సైన్యం రంగంలోకి దిగింది. రెస్క్యూ ఆపరేషన్ కోసం 30కి పైగా హెలికాప్టర్లను సహాయక చర్యల కోసం వినియోగిస్తున్నది. సహాయక చర్యల కోసం భారత్‌తోపాటు దక్షిణ కొరియా తమ వైమానిక, రెస్క్యూ బృందాలను నేపాల్‌కు పంపించాయి. భారత ప్రభుత్వం ప్రత్యేకంగా రెండు విమానాల్లో అత్యవసర సహాయక సామగ్రిని ఖాఠ్మాండుకు చేరవేసింది.

నేపాల్ వరదల నేపథ్యంలో భారత ప్రధాని మోదీ ఫోన్‌లో ఆ దేశ ప్రధాని బాలెన్ షాతో సంభాషించారు. భారత్ నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందించేందుకైనా సిద్ధమని భరోసానిచ్చారు. వరదల వల్ల జరిగిన ప్రాణ, ఆస్త నష్టాలపై ఆరా తీశారు. విపత్తులో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గల్లంతైన వారి ఆచూకీ కనుగొనే రెస్క్యూ ఆపరేషన్లకు పూర్తి సహకారం ఇస్తామని హామీ ఇచ్చారు.

# 7న జలవివాదాల కమిటీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ కమిటీ సమావేశాల్లో చర్చించడానికి అప్పట్లో తెలంగాణ అభ్యంతరం తెలిపింది. రెండు రాష్ట్రాలు కమిటీకి ఎజెండాను ప్రతిపాదించకపోవడంతో తదుపరి సమావేశం సాధ్యం కాలేదు. ఇటీవల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అధ్యక్షతన జరిగిన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో చర్చల ద్వారా జలవివాదాలు పరిష్కరించుకోవాలని ఆయన రెండు రాష్ట్రాలకు సూచించారు. దీంతో తక్షణమే సీడబ్ల్యూసీ కమిటీ రెండో సమావేశాన్ని నిర్వహించనుంది.

### 1న తుమ్మిడిహెట్టిపై సీడబ్ల్యూసీ భేటీ

ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణలో భాగంగా కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తుమ్మిడిహెట్టి వద్ద బరాజ్ నిర్మాణం విషయంలో కదలిక వచ్చింది. 150 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మించడానికి మహారాష్ట్రను ఒప్పించాలని కోరుతూ జూన్ 11న ప్రధాని నరేంద్రమోదీకి సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. పీఎం కార్యాలయ సూచనల మేరకు ఈ అంశంపై సెప్టెంబర్ 1న మహారాష్ట్ర, తెలంగాణ అధికారులతో సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించనుంది. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులో వార్ధా, వెయిన్‌గంగా నదులు ప్రాణహిత నదిలో కలిసే ప్రాంతానికి ఎగువన లంబాకారాంలో బరాజ్ నిర్మించడానికి ఇప్పటికే తెలంగాణ ప్రీఫిజిబిలిటీ నివేదికను సిద్ధం చేసింది. బరాజ్ నిర్మాణంతో మహారాష్ట్రలో ఏర్పడనున్న ముంపు విషయంలో ఆ రాష్ట్రం అభ్యంతరం వ్యక్తం చేస్తుండడంతో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కావడం లేదు. గతంలో 148 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మాణానికి అంగీకరించిన మహారాష్ట్ర తాజా చర్చల్లో 150 మీటర్లకు ఎత్తు పెంచేందుకు సమ్మతిస్తే తెలంగాణకు భారీ ఊరట లభించనుంది.

## కేంద్రం నిధులివ్వకున్నా వెనక్కి తగ్గం: పొంగులేటి

హైదరాబాద్: కేంద్రం నిధులు ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇళ్ల చివరి బిల్లులను మంజూరు చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గబోదని రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టంచేశారు. ఈ మేరకు బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. “ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రావాల్సిన కేంద్ర వాటా కోసం ఏడాదిగా ఎదురు చూశాం. అయినా ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు. బిల్లుల కోసం ప్రధాని మోదీని, కేంద్ర మంత్రిని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా కలిసి విన్నవించారు. కేంద్రం తన బాధ్యతను నిర్వహించకపోయినా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల చివరి బిల్లులను మంజూరు చేస్తుంది. ఈ ఏడాది మార్చి 31 నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న 15,475 మంది లబ్ధిదారులకు చివరి బిల్లు కింద రూ.185 కోట్లను విడుదల చేస్తున్నాం. బిల్లులు లబ్ధిదారుల ఖాతాలో గురువారం జమవుతాయి. మిగిలినవారికి విడతల వారీగా మంజూరు చేస్తాం. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను సెప్టెంబరు 15 నాటికి ఎంపిక చేస్తాం” అని మంత్రి పొంగులేటి తెలిపారు.

# గ్రామాల నుంచి ఒలింపిక్స్ దాకా!

హైదరాబాద్, ఆగస్టు 26 (ప్రజాతీర్పు)

గ్రామాలు, పట్టణాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి.. అంతర్జాతీయ స్థాయి శిక్షణతో వారిని ఒలింపిక్స్ వేదిక వరకు తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ.. దక్షిణ కొరియాలోని ప్రతిష్ఠాత్మక ‘కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (కేఎన్‌ఎస్‌యూ)’తో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం ‘ఎక్స్’ వేదికగా కీలక అంశాలను ఆయన పంచుకున్నారు. ప్రపంచ స్థాయి క్రీడా శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్, హైపెర్ఫార్మెన్స్ ఎడ్యుకేషన్ తదితర రంగాల్లో ఈ భాగస్వామ్యం దోహదపడు తుందన్నారు. తెలంగాణ క్రీడా ప్రతిభకు ప్రపంచస్థాయి శిక్షణ, క్రీడా విజ్ఞానం, అత్యుత్తమ శిక్షణ విధానాలను అనుసంధానించే వారధిగా ఈ భాగస్వామ్యం నిలుస్తుం దన్నారు. అథ్లెట్ ట్రైనింగ్, స్పోర్ట్స్ సైన్స్, హైపెర్ఫార్మెన్స్ ఎడ్యుకేషన్‌లో కేఎన్‌ఎవీసయూ అనుభవాన్ని తెలంగాణ యువ క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గత దక్షిణ కొరియా పర్యటన సందర్భంగా తాను, కేఎన్‌ఎవీసయూ ఉన్నత ప్రతినిధి బృందంతో సమావేశమైన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. కేఎన్‌ఎస్‌యూ అధ్యక్షుడు మూన్ వోన్–జే సహా ఉన్నతస్థాయి ప్రతినిధులతో అప్పట్లో విస్తృత చర్చలు జరిపినట్లు తెలిపారు. ప్రతిపాదిత యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతో, కేఎన్‌ఎవీసయూ భాగస్వామ్యంపై ఆ సందర్భంగా చర్చలు జరిగాయని, ఇప్పుడు అవి ఎంవోయూ రూపంలో కార్యరూపం దాల్చాయని వెల్లడించారు. ప్రపంచ క్రీడా రంగంలో కేఎన్‌ఎస్‌యూకు ఉన్న ప్రాధాన్యాన్ని పారిస్ ఒలింపిక్స్ ఫలితాలు చాటి చెబుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా సాధించిన 32 పతకాల్లో 16 పతకాలు కేఎన్‌ఎవీసయూలో శిక్షణ పొందిన క్రీడాకారులే సాధించారని తెలిపారు. అదే తరహా క్రీడా నైపుణ్యం, అత్యుత్తమ ప్రదర్శన సంస్కృతిని తెలంగాణలోనూ తీసుకురా వాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ కీలక భాగస్వామ్యానికి కృషి చేసిన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఆ శాఖ అధికారులు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రతినిధులను ఈ సందర్భంగా సీఎం అభినందించారు. ప్రపంచ క్రీడా ప్రమాణాలను తెలంగాణ యువ క్రీడాకారులకు చేరువ చేసేందుకు ఈ ఒప్పందం కొత్త అవకాశాలను తెరుస్తుందని అభిప్రాయపడ్డారు. భారత్ 2036 ఒలింపిక్స్ వైపు అడుగులు వేస్తున్న నేపథ్యంలో తెలంగాణ కూడా అందుకు సిద్ధమవుతోందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన క్రీడా ఈవెంట్‌కు ఆతిథ్యమివ్వడమే కాకుండా.. భారత్‌కు గర్వకారణంగా నిలిచే క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యమన్నారు యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (కేఎన్‌ఎస్‌యూ) మధ్య కుదిరిన ఒప్పందం ద్వారా.. ఇరు విశ్వవిద్యాలయాలు క్రీడా విద్య, స్పోర్ట్స్ సైన్స్, పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణలు, అధ్యాపకుల అభివృద్ధి, విద్యార్థుల మార్పిడి, అత్యున్నత స్థాయి క్రీడాకారుల శిక్షణ, పనితీరు మెరుగుదల వంటి అంశాల్లో పరస్పరం సహకరించుకోనున్నాయి. ఒప్పందంలో భాగంగా అకడమిక్ కార్యక్రమాలు, పాఠ్య ప్రణాళికల అభివృద్ధి, నాణ్యతా ప్రమాణాల మెరుగుదల వంటి అంశాల్లో ఇరు సంస్థలు కలిసి పనిచేయనున్నాయి. అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రొఫెషనల్ సిబ్బంది పరస్పర మార్పిడి ద్వారా అంతర్జాతీయ అనుభవాన్ని పంచుకునే అవకాశం కలుగుతుంది. అత్యున్నత స్థాయి క్రీడాకారుల పనితీరును మెరుగుపరచడంలో స్పోర్ట్స్ సైన్స్ కీలకంగా మారుతున్న నేపథ్యంలో ఈ శిక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. స్పోర్ట్స్ సైన్స్, కోచింగ్, అథ్లెట్ డెవలప్‌మెంట్, పనితీరు మెరుగుదల వంటి అంశాల్లో ఇరు విశ్వవిద్యాలయాలు తమ అనుభవం, నైపుణ్యాలను పరస్పరం పంచుకోనున్నాయి. కాన్ఫరెన్సులు, సెమినార్లు, శిక్షణా కార్యక్రమాలు, నిపుణుల పరస్పర సందర్శనలు, ఉత్తమ అంతర్జాతీయ విధానాల మార్పిడి ద్వారా సంస్థాగత సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఒప్పం దంలో ఉద్దేశించారు. ఈ సహకారంలో హైదరాబాద్‌లోని రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ సమన్వయ సంస్థగా వ్యవహరించనున్నారు. ఇరు విశ్వవిద్యాలయాల మధ్య కమ్యూనికేషన్, సంస్థాగత సమన్వయానికి సహకరించడం మాత్రమే వారి పాత్ర. కాన్సులేట్‌పై ఎలాంటి చట్టపరమైన, ఆర్థిక, అకడమిక్ లేదా పరిపాలనా బాధ్యతలు ఉండవు. ఈ ఒప్పందం ఐదేళ్లపాటు అమల్లో ఉంటుంది. పరస్పర అంగీకారంతో దీనిని పునరుద్ధరించుకోవచ్చు లేదా సవరించుకోవచ్చు. ఏదైనా ఒక సంస్థ ఒప్పందాన్ని ముగించాలనుకుంటే ఆరు నెలల ముందస్తు లిఖితపూర్వక నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది. కాగా, తెలంగాణలో క్రీడా విద్య, శిక్షణ, పరిశోధనకు అంతర్జాతీయ ప్రమా ణాలను అనుసంధానించడంలో ఈ భాగస్వామ్యం కీలక అడుగుగా నిలిచే అవకాశం ఉంది. ముఖ్యంగా దక్షిణ కొరియా క్రీడా విద్య, శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్ రంగాల్లో సాధించిన అనుభవాన్ని తెలంగాణలోని క్రీడా విద్యార్థులు, కోచ్‌లు, పరిశోధకులు, క్రీడాకారులు అందిపుచ్చుకునేందుకు ఈ సహకారం ఉపయోగపడనుంది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ( కేఎన్‌ఎస్‌యూ) మధ్య కుదిరిన ఒప్పందం ద్వారా.. ఇరు విశ్వవిద్యాలయాలు క్రీడా విద్య, స్పోర్ట్స్ సైన్స్, పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణలు, అధ్యాపకుల అభివృద్ధి, విద్యార్థుల మార్పిడి, అత్యున్నత స్థాయి క్రీడాకారుల శిక్షణ, పనితీరు మెరుగుదల వంటి అంశాల్లో పరస్పరం సహకరించుకోనున్నాయి.

# ‘చే’జారిపోతోందా?

(మొదటి పేజీ తరువాయి)

ఖాళీ అయిన రాజ్యసభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా మీనాక్షి నటరాజన్ నామినేషన్ దాఖలు చేయగా తెలంగాణలోని ఓ ప్రైవేట్ కేసు వివరాల వల్ల రిటర్నింగ్ ఆఫీసర్ నామినేషన్‌ను తిరస్కరించింది. ఆమె రాజకీయ జీవితంలో అతిపెద్ద ఎదురుదెబ్బగా మారింది. తెలంగాణ వంటి సంక్లిష్టమైన రాష్ట్రంలో గ్రూపు రాజకీయాలను నడిపించడంలో ఆమె అనుభవం సరిపోలేదనే సంకేతాలు పంపాయి. రాజ్యసభ అవకాశాన్ని కోల్పోవడం వల్ల ఢిల్లీ స్థాయిలోనూ, తెలంగాణ నేతల వద్ద కూడా ఆమె రాజకీయ పరపతి మరింత తగ్గిపోయిందనే విశ్లేషణలు సాగుతున్నాయి. కేవలం మంచి ఇమేజ్, రాహుల్ గాంధీ ఆశీస్సులు మాత్రమే ప్రాంతీయంగా బలంగా ఉన్న వర్గ రాజకీయాలను నియంత్రించలేవు. తెలంగాణ కాంగ్రెస్ మరింత వివాదాల్లోకి వెళ్లకుండా ఉండాలంటే.. మీనాక్షి నటరాజన్ తన మెతక వైఖరి ని వీడి, శస్త్రచికిత్స తరహా కఠిన నిర్ణయాలు తీసుకోవడం లేదా అధిష్టానం ఒక పవర్‌ఫుల్ ప్రత్యామ్నాయ వ్యూహకర్తను రంగంలోకి దించడం తప్ప వేరే మార్గం కనిపించదని అంటున్నారు.

## భూభారతి మంత్రులకు వజ్రాల హారతి

- భూభారతి అవకతవకలపై రాహుల్ గాంధీకి లేఖ
- 5, 6 తేదీల్లో పెద్ద ఎత్తున నిరసన దీక్షలు
- ప్రభుత్వం స్పందించకుంటే అసెంబ్లీ ముట్టడి

హైదరాబాద్, ఆగస్టు 26 (ప్రజాతీర్పు)

భూభారతి మంత్రులకు వజ్రాల హారతిగా మారిందని, నిషేధిత జాబితాలోని భూమిపై కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి(దీజీా ూముఽవతీ ౕాశ్రీశ్రీవ్ఱ మీఖ్ష్రవంష్త్రఖుతీ =వఽఽవఎ) డిమాండ్ చేశారు. ఇందులో ఎవరి కుట్ర ఉందో సీఎం రేవంత్‌రెడ్డి బయటపెట్టాలన్నారు. సిట్టింగ్ జడ్జి, సీబీఐ విచారణకు ఎందుకు కోరడంలేదని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి దీనికి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భూభారతి అవకతవకలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్ 5, 6 తేదీల్లో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున నిరసన దీక్షలు చేపడుతామని, సర్కారు స్పందించకుంటే 7న అసెంబ్లీ ముట్టడి చేపడతామని ఆయన పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిషేధిత భూముల జాబితా(22ఏ)ను అడ్డు పెట్టుకుని లక్షల కోట్ల రూపాయల కుంభకోణానికి తెరలేపిందని ఆరోపించారు. అంతేకాకుండా రాష్ట్రంలో జరుగుతున్న భూ బదిలీలు, చీక టి ఒప్పందాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన బినామీ, షెల్ కంపెనీలకు సుమారు రూ.15 వేల కోట్ల ఆస్తులు అక్రమంగా బదిలీ అయ్యాయని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. ఆయన క్యాబినెట్ మంత్రిగా ఉంటూ సొంత కంపెనీలకు లబ్ధి చేకూర్చుకోవడం దారుణమన్నారు. గత ప్రభుత్వంలో ‘ధరణి’ పేరుతో జరిగిన దోపిడీని తీవ్రంగా విమర్శించిన కాంగ్రెస్ నాయకులు, నేడు అదే విధానాన్ని ‘భూ భారతి’ పేరుతో మంత్రులకు వజ్రాల హారతిగా మలుచుకున్నారని విమర్శించారు. రాష్ట్రం నుంచి ప్రతి నెలా రూ.200 కోట్లు ఢిల్లీలోని రాహుల్ గాంధీకి ముడుపులుగా వెళ్తున్నాయంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారని, ఈ ఆరోపణలపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద వచ్చే నెల 5, 6 తేదీల్లో బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, భూములను నిషేధిత జాబితాలో చేర్చబడిన బాధితులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన దీక్షలు చేపట్టను న్నట్లు మహేశ్వర్‌రెడ్డి ప్రకటించారు. రాహుల్ గాంధీకి 22ఏ భూములపై లేఖ రాసినట్లు 22ఏ భూముల సంక్షోభంపై తక్షణమే జోక్యం చేసుకుని, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని క్యాబినెట్ నుంచి తొలగించా లని పేర్కొన్నట్లు ఏలేటి తెలిపారు.

## నేపాల్ ప్రధాని బాలెన్ షాతో మాట్లాడిన ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

మానవతా, సహాయక చర్యల రూపంలో భారత్ పూర్తి మద్దతును అందిస్తుందని ప్రధాని మోదీ షాకు హామీ ఇచ్చారు. ఈ క్లిష్ట సమయంలో నేపాల్‌లోని నా సోదర సోదరీమణులకు భారతీ యులందరూ అండగా నిలుస్తారని, నేపాల్‌కు సాధ్యమైనంత మేర మానవతా దృక్పథంతో కూడిన సహాయాన్ని అందించడానికి భారత్ సిద్ధంగా ఉందన్నారు. సహాయక, పునరావాస చర్యల విషయంలో మా బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, ‘ఎక్స్‘ వేదికగా ప్రధాని మోదీ పోస్ట్ చేశారు.

# రాహుల్ X కంగనా

(మొదటి పేజీ తరువాయి)

కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. సంప్రదాయ పండుగకు సంబంధించిన ప్రకటనలో ఆమె వస్త్రధారణ అభ్యంతరకరంగా ఉందంటూ సోషల్‌మీడియా ద్వారా నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ అంశం రాజకీయపరంగానూ దుమారం రేపింది. కృతి వస్త్రధారణపై బీజేపీ ఎంపీ, నటి కంగనా రనౌత్(దీజీా పీా ఖుఅస్త్రుఅు ౫ఽఖుబ్)కు ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ(ూ×జజ శ్రీముఽవతీ ౫ష్త్రబశ్రీ +ఖఅఽష్త్రఱ) మధ్య వాగ్యుద్ధం జరుగుతున్నది. కంగనా ‘బ్రో కాస్త ఆగు’ అంటూ రాహుల్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మొత్తానికి ఇప్పుడీ అంశం కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధంగా మారింది. ఇంతకీ ఎంపీ కంగనా రనౌత్ ఏమని స్పందించారంటే.. ‘సంప్రదాయ పండుగ రాఖీకి సంబంధించిన ప్రకటనలో అభ్యంతర దుస్తులతో నటించడం బాధాకరమని తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ‘నటి కృతి సనన్ నటించిన ఆభరణాల వాణిజ్య ప్రకటనలో ఆమె వస్త్రధారణ అభ్యంతరకరం. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన రాఖీ పండుగ సందర్భంగా ప్రకటన చిత్రీకరణ జరిగింది. అయితే.. ప్రకటనలో ఆమె ధరించిన దుస్తులు విచిత్రంగా, అభ్యంతరకరంగా ఉన్నాయి. రాఖీ పండుగకు సంప్రదాయాలకు అద్దం పట్టే ఎన్నో రకాల దుస్తులు ఎంపిక చేసుకోవచ్చు. కానీ.. కృతి మాత్రం అందుకు భిన్నంగా అభ్యంతర దుస్తులు ఎంచుకోవడం బాధాకరం’ అంటూ రాసుకొచ్చారు.

### ఎంపీ కంగనాకు నటి కృతి కౌంటర్

ఎంపీ కంగనా రనౌత్ పోస్టుపై నటి కృతి సనన్ కౌంటర్ ఇచ్చారు. వస్త్రధారణ, సంప్రదాయాలు వేర్వేరు అంశాలని, దయచేసి వస్త్రధారణ అంశాన్ని సంప్రదాయాలకు ముడిపెట్టవద్దని సూచించారు. మహిళల వస్త్రధారణను బట్టి వారి గౌరవాన్ని అంచనా వేయవద్దని హితవు పలికారు.

ఎవరికి నచ్చిన దుస్తులు వారు ధరించే స్వేచ్ఛ ఉంటుందని రాసుకొచ్చారు. రక్షాబంధన్ పండుగ అర్థం భావోద్వేగాలతో కూడుకున్నదే, కానీ దుస్తులతో సంబంధం లేదని తేల్చిచెప్పారు. మరోవైపు, కృతి సనన్‌కు మద్దతుగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ నిలిచారు. మహిళల వస్త్రధారణ అనేది వారి వ్యక్తిగత ఎంపిక అంటూ వ్యాఖ్యానించారు.

### దుస్తులు మహిళల వ్యక్తిగత ఎంపిక: రాహుల్

వాణిజ్య ప్రకటనలో నటి కృతి సనన్ వస్త్రధారణపై సోషల్ మీడియాలో ట్రోలింగ్‌పై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం స్పందించారు. సోషల్ మీడియా వేదికగా కృతి సనన్‌కు మద్దతు ప్రకటించారు. ‘మహిళలు ఏ తరహా దుస్తులు ధరించాలి.. ఎక్కడికి వెళ్లాలనేది వారి సొంత ఎంపిక. కేవలం వస్త్రధారణ ఆధారంగా మహిళలను ట్రోల్ చేయడం సరికాదు. అలా ట్రోల్ చేయడం పితృస్వామ్య భావజాలంలో భాగమే. పితృస్వామ్యాన్ని కూల్చివేయాల్సిందే. మహిళలెవరికీ బానిసలు కాదు. మహిళల వ్యక్తిగత స్వేచ్ఛను ప్రతిఒక్కరూ గౌరవించి తీరాలి’ అని సూచించారు.

### రాహుల్‌కు కంగనా రీకౌంటర్

రాహుల్ వ్యాఖ్యలపై బుధవారం ఎంపీ కంగనా స్పందిస్తూ.. ‘బ్రో.. కాస్త ఆగు’ అంటూ ఆమె వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పితృస్వామ్యాన్ని కూల్చేస్తామని రాహుల్ గళమెత్తే ముందు మహిళా సాధికారత విషయంలో ఒకసారి కాంగ్రెస్ వైఖరిని పునః సమీక్షించుకోవాలని హితవు పలికారు. చట్టసభల్లో మహిళల రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకించిందని గుర్తుచేశారు. ట్రిపుల్ తలాక్ విషయంలో కాంగ్రెస్ వైఖరిని గుర్తుచేసుకోవాలని హితవు పలికారు.



# మిలాద్-ఉన్-నబీ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, సీపీ

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 26 (ప్రజా తీర్పు):**

మిలాద్-ఉన్-నబీ పండగాను పురస్కరించుకొని బుధవారం నగరంలో నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రవక్త మహమ్మద్ ప్రపంచానికి ప్రేమ, దయ, కరుణ, సహనం, సోదరభావం వంటి గొప్ప విలువలను బోధించారని తెలిపారు. ఆయన అందించిన సందేశం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రవక్త జీవితం, బోధనల నుంచి స్ఫూర్తి పొందుతూ పరస్పర సామరస్యంతో జీవించాలని పిలుపునిచ్చారు.



# అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో అలరించిన "త్రాలాల"

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 26 (ప్రజా తీర్పు):**

కొత్తపల్లి లోని అల్ఫోర్స్ బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో "త్రాలాల" పేరుతో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమం అలరించింది. ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా ఎదగడానికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించాలని, తల్లిదండ్రుల లక్ష్యాలను సైతం చేధించి ఉన్నత స్థానాలలో స్థిరపడాలని కోరారు. విద్యార్థుల ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# హార్డికర్ సేవలు చిరస్మరణీయం: కాంగ్రెస్ నాయకుల నివాళి

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్ ) ఆగస్టు 26**

భారత కాంగ్రెస్ సేవాదళ్ వ్యవస్థాపకులు డా. ఎన్.ఎస్. హార్డికర్ వర్ధంతి సందర్భంగా తాండూరులో ఆయన పవిత్ర స్మృతికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. సేవాదళ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇందూరి గట్టయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. పెద్దబోయిన శంకర్ హాజరై డా. ఎన్.ఎస్. హార్డికర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సేవాదళ్ వ్యవస్థాపకులు హార్డికర్ దేశానికి, కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ మొమీన్ అలీ, ప్రధాన కార్యదర్శి కట్కూల మల్లేష్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పెద్దబోయిన రవీందర్, పెద్దబోయిన రాజేశం (పప్పీ), కా మెర ప్రణీత్, మేడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం కలిసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్..

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 26.**



విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . అర్బన్ హౌసింగ్ కాలని డబల్ బెడ్ రూమ్ మౌలిక సదుపాయాలు కల్పన కోసం గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి సందర్శన సందర్భం గా ప్రతిపాదనలు ఇవ్వడం జరిగిందని అట్టి ప్రతిపాదనలకు ఫైనాన్స్ క్లియరెన్స్ ఇవ్వాలని కోరడం జరిగింది. 200 కోట్ల తో మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ పనులు త్వరగా పూర్తి చేయాలని,జగిత్యాల లో స్పోర్ట్స్ అభివృద్ధికి హెచ్ సి ఏ ఆధ్వర్యం లో అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ కు స్థలం కేటాయించాలని కోరగా క్యాబినెట్ ఆమోదం తో మంజూరు చేస్తామని తెలిపారు అని ,యావర్ రోడ్డు విస్తరణ కూడా చేపట్టాలని కోరగా సానుకూలంగా స్పందించినందుకు జగిత్యాల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలపడం జరిగింది అన్నారు.

# ఆలయాల అభివృద్ధే ధ్యేయం గా ముందుకెళుతున్న...

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 26.**

జగిత్యాల పట్టణ 12వ వార్డు ధరూర్ క్యాంప్ శ్రీ కోదండ రామాలయం లో టిటిడి నిధులు 10 లక్షలతో నిర్మించిన భజన మందిరాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. అంతకుముందు రామాలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి రావడం జరిగింది . ప్రజా సేవే భగవంతుని సేవ గా భావిస్తా... పట్టణంలో అన్ని ఆలయాల అభివృద్ధి కి నిధులు మంజూరు చేయటం జరిగింది. మన ధర్మాన్ని సంస్కృతిని మనం కాపాడుకోవాలి ఇతర మతాలను గౌరవించాలి. ఆలయాల్లో వి ఐ పి లకే సేవలు కాకుండా సాధారణ భక్తులకు ఆలయాల్లో ప్రాధాన్యత కల్పించడం కమిటి బాధ్యత అన్నారు. దైవారాధన ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుంది అని అన్నారు. సర్వేజన సుఖినోభవంతు అనేది హిందూ ధర్మం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వాణి శ్రీనివాస్,కమిషనర్ సత్య ప్రణవ్ ,డి సి సి అధ్యక్షులు గాజంగి నందయ్య, కె డి సీసీ జిల్లా



మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు, కౌన్సిలర్ ప్రశాంత్ రావు,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ ,మాజీ మున్సిపల్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్, ఆలయ చైర్మెన్ హరీష్, కమిటి సభ్యులు ,మాజీ ఆలయ చైర్మెన్ నరేష్ ,మాజీ కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు,నాయకులు,భక్తులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# నిరుద్యోగుల పాలిట దేవుడైన అశ్వారావుపేట పోలీస్ శాఖ

- ఖాకీల మానవత్వం.. ఉచితంగా ఉద్యోగ శిక్షణ, వసతి
- యువత భవితకు బాట వేస్తున్న ఎస్పీ రోహిత్ రాజ్

**అశ్వారావుపేట, ఆగస్టు 26, (ప్రజా తీర్పు ):**

కేవలం శాంతి భద్రతలకే పరిమితం కాకుండా నిరుద్యోగ యువత భవితకు భరోసా ఇస్తూ అశ్వారావుపేట పోలీస్ శాఖ మానవత్వాన్ని చాటుకుంది, జిల్లా ఎస్పీ శ్రీ రోహిత్ రాజ్, ఐపిఎస్ వారి ప్రత్యేక చొరవతో, వారి సూచనల మేరకు అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణతో పాటు ఉచిత రెసిడెన్షియల్ వసతి కల్పించడం నిజంగా అభినందనీయం, డబ్బులు లేక కోచింగ్ కు వెళ్లలేని పేద యువతకు ఈ నిర్ణయం వరంలా మారనుంది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలనుకునే అభ్యర్థులు తమ దరఖాస్తు ఫారమ్ ను పూర్తిగా నింపి ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ లో సమర్పించాలని ఎస్సై టి. యయాతి రాజు తెలిపారు, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరికీ సెప్టెంబర్ 6న ప్రవేశ పరీక్ష నిర్వహించి, అందులో ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేస్తామన్నారు, ఎంపికైన వారికి అనుభవజ్ఞులైన అధ్యాపకులతో పోలీస్ పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని అంశాల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు, ఉండి చదువుకునేందుకు వసతి కూడా ఉచితంగా కల్పించనుండటం గొప్ప విషయం. నిరుద్యోగంతో ఇబ్బంది పడుతున్న ఎంతో మంది యువతకు ఉద్యోగాల వేటలో పోలీస్ శాఖ అండగా నిలవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది, ఖాకీ అంటే కేవలం కఠినత్వం కాదు, కరుణ కూడా ఉంటుందని నిరూపిస్తున్నారు. ఎస్పీ రోహిత్ రాజ్ తీసుకున్న ఈ నిర్ణయానికి ప్రజలు, యువత శభాష్ అంటున్నారు, అశ్వారావుపేట స్టేషన్ పరిధిలోని అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులంతా ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోలీస్ ఉద్యోగం సాధించాలని పోలీస్ శాఖ కోరుతోంది.

# టేకులపల్లిలో సామాజిక చైతన్య నాటకాలు

## ఏరియా జి. ఎం.వి కృష్ణయ్య

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 26**

సింగరేణి ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో ఆగస్టు 27, 28 తేదీల్లో టేకులపల్లి సింగరేణి కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో సామాజిక చైతన్య నాటక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. 27న డా. బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర ఆధారంగా 'సంఘం శరణం గచ్చామి', 28న మహాత్మా జ్యోతిరావు పూలే జీవిత చరిత్ర ఆధారంగా 'సత్యశోధన' నాటకాలు ప్రదర్శించనున్నట్లు ఏరియా జీఎం వి. కృష్ణయ్య తెలిపారు. సామాజిక సమానత్వం, విద్య, హక్కులు, చైతన్యంపై అవగాహన కల్పించే ఈ కార్యక్రమాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# సివిల్ జడ్జి గా కక్షిదారులకు న్యాయం అందించారు...

- ప్రిన్సిపల్ జిల్లా జడ్జి రత్నా పద్మావతి
- జూనియర్ సివిల్ జడ్జి లావణ్యకు ఘన సన్మానం

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 26.**



జగిత్యాలలో జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేసిన లావణ్య కక్షిదారులకు న్యాయశీ అందించారని ప్రిన్సిపల్ జిల్లా జడ్జి రత్న పద్మావతి కొనియాడారం. జగిత్యాల జిల్లా కోర్టులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహించి సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న లావణ్యకు జగిత్యాల బార్ అసోసియేషన్ మంగళవారం రాత్రి ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపల్ జిల్లా జడ్జి రత్నా పద్మావతి మాట్లాడుతూ... లావణ్య అనతి కాలంలోనే వెయ్యికి పైగా కేసులను పరిష్కరించి కక్షిదారులకు సత్వర న్యాయం అందించారని కొనియాడారు. ఉద్యోగంలో బదిలీలు సహజమని, పదోన్నతి పొందడం ఎంతో సంతోషంగా ఉందని, అయితే జగిత్యాల నుండి బదిలీపై వెళ్తుండడం బాధగా ఉందని ఆమె అన్నారు. రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం న్యాయవాదులు లావణ్యకి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి నిఖిషా గారు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్ర నర్సయ్య, ఉపాధ్యక్షులు మర్రిపెల్లి సత్యప్రకాశ్, ప్రధాన కార్యదర్శి అందే మారుతి, న్యాయవాదులు రాచకొండ శ్రీరాములు, బండ భాస్కర్ రెడ్డి, డబ్బు లక్ష్మారెడ్డి, ముదిగంటి జనార్దన్ రెడ్డి, వెంకటేశ్వర్ రావు,పెండెం మహేందర్,సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# సులానగర్ పీహెచ్‌సీ స్థలంలో ఆలయ నిర్మాణానికి అనుమతి ఇవ్వొద్దు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 26**



ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)కు కేటాయించిన ప్రభుత్వ స్థలంలో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి అనుమతి ఇవ్వవద్దని కోరుతూ ముత్యాలంపాడు క్రాస్ రోడ్ గ్రామానికి చెందిన కాలే ప్రసాదరావు టేకులపల్లి మండల తహశీల్దార్‌కు వినతిపత్రంసమర్పించారు. పీహెచ్‌సీకి సంబంధించిన ప్రభుత్వ స్థలంలో సుమారు రెండు కుంటల భూమిని ఆలయ నిర్మాణం కోసం కేటాయించేందుకు ఒక వ్యక్తి అనుమతి కోరుతూ దరఖాస్తు చేసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ప్రసాదరావు తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని ఇతర అవసరాలకు వినియోగించడం వల్ల భవిష్యత్తులో ఆసుపత్రి విస్తరణ, అదనపు వైద్య సదుపాయాల ఏర్పాటు, రోగులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.అలాగే, ప్రభుత్వ వైద్య సంస్థకు కేటాయించిన స్థలంలో మతపరమైన నిర్మాణానికి అనుమతి ఇస్తే భవిష్యత్తులో ఇతర మతాలకు చెందిన వారు కూడా ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలకు అనుమతులు కోరే అవకాశం ఉందని, దీనివల్ల ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు ప్రజా ప్రయోజనాలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అందువల్ల సులానగర్ పీహెచ్‌సీకి కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని పూర్తిగా ప్రజా వైద్య అవసరాలకే వినియోగించేలా పరిరక్షించాలని, ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి సంబంధించిన దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి అనుమతి నిరాకరించాలని తహశీల్దార్‌ను కాలే ప్రసాదరావు కోరారు. ప్రజల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఐ ఎఫ్ టి యు జిల్లా సదస్సును జయప్రదం చేయండి

## రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు డి ప్రసాద్ పిలుపు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు) ఆగస్టు 26**

టేకులపల్లి :కాంట్రాక్ట్, మోటార్,ఆటో హమాలీ గ్రామపంచాయతీ మున్సిపల్,భవన నిర్మాణ తదితర సంఘటిత అసంఘటిత రంగా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సామక్య ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న కొత్తగూడెం సి ఈ. ఆర్ క్లబ్ లో జిల్లా సదస్సును నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సుకు సంఘటిత. అసంఘటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు. డి ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం హైటెక్ కాలనీ లో జరిగిన కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘటిత ఆ సంగటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన వేతనం చట్టబద్ధహక్కులు, సౌకర్యాలు అమలు చేయడం లేదని అన్నారు జిల్లాలో కార్మిక శాఖ ఇతర ప్రభుత్వ అధికారులు



చట్టాలు హక్కులు సంక్షేమ సౌకర్యాలు .అమలు జరిగేలా చర్యలు తీసుకోవడం లేదని సింగరేణి కేటీపీఎస్ నవభారత్ ఐటిసి క్వారీ లాంటి పరిశ్రమలలో కార్మికులకు కనీస రక్షణ కల్పించకపోవడంతో ప్రమాదాలు జరిగి కార్మికుల ప్రాణాలు కోల్పోతున్నారని వారు అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య ఆందోళనలకు పూనుకోవాల్సి ఉందని ఐ ఎఫ్ టి యు భావిస్తుందని ఆ ఉద్యమ రూప కల్పనకు జరుగుతున్న జిల్లా సదస్సుకు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శివయ్య, ప్రసాద్,బాలు, సునీత, ఎర్రమ్మ,కౌసల్య, గణేష్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాల కేంద్ర భవనం పునఃప్రారంభం

**రామడుగు, ఆగస్టు 26 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రామడుగు మండలంలోని షానగర్ గ్రామ పాల ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో సుమారు 35 ఏళ్ల క్రితం నిర్మించిన పాల కేంద్ర భవనానికి మరమ్మతులు చేపట్టి బుధవారం పునఃప్రారంభించారు. కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్ కుమార్, కరీంనగర్ డెయిరీ మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పాల ఉత్పత్తిదారుల సంస్థ ప్రస్థానాన్ని పలువురు గుర్తు చేసుకున్నారు. 1980,90 దశకంలో రైతుల సహకారంతో ప్రారంభమైన సంస్థ క్రమంగా అభివృద్ధి చెందుతూ అప్పట్లోనే సొంత భవనాన్ని నిర్మించుకుందని తెలిపారు. సుమారు 35 ఏళ్ల అనంతరం భవనానికి అవసరమైన మరమ్మతులు చేపట్టి నూతన రూపంతో తిరిగి ప్రారంభించడం పట్ల పాల ఉత్పత్తిదారులు హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్ డెయిరీ అనుబంధంతో దశాబ్దాలుగా గ్రామంలోని పాల ఉత్పత్తిదారులకు అండగా నిలుస్తూ పాడి పరిశ్రమ, పశుసంపద అభివృద్ధికి సంస్థ కృషి చేస్తోందని పేర్కొన్నారు. రైతులకు రుణాల ద్వారా నూతన పశువులను అందించడంలో సహకరించడం, రైతులు, పశువులకు బీమా సదుపాయాలు కల్పించడం, ప్రతి సంవత్సరం ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించడం వంటి సేవలను అందిస్తోందని తెలిపారు. రైతుల పిల్లల విద్యను ప్రోత్సహించేందుకు స్కాలర్‌షిప్‌లు అందించడంతో పాటు, గ్రామానికి చెందిన పాడి రైతు భేతి రవీందర్ కుమార్తె వివాహానికి వివాహ ప్రోత్సాహకంగా పుస్తెమట్టెలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. రైతుల సంక్షేమం, పాడి పరిశ్రమ అభివృద్ధి, గ్రామీణ రైతుల ఆర్థిక ప్రగతికి కరీంనగర్ డెయిరీ అందిస్తున్న సేవలు అభినందనీయమని పాల ఉత్పత్తిదారులు పేర్కొన్నారు. డెయిరీ అభివృద్ధితో పాటు రైతుల సమస్యల పరిష్కారానికి చైర్మన్ చేస్తున్న కృషిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డెయిరీ సూపర్వైజర్ లింగచారి, డెయిరీ డాక్టర్ సాయి, ఉప సర్పంచ్ చిరుత ఆంజనేయులు, పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు పోర్తి సత్యనారాయణ, డైరెక్టర్లు మాడిశెట్టి అనిల్, చిరుత ఎల్లయ్య, చిరుత రాజేశం, సైండ్ల మల్లయ్య, సైండ్ల వెంకటేశం, గోలి లచ్చయ్య, పర్లపెల్లి రాజయ్య, డెయిరీ నిర్వాహకులు చిరుత మధన్, చిరుత మహేష్, పాల ఉత్పత్తిదారులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**(వినోద్, ప్రజా తీర్పు, మల్కాజిగిరి, మేడ్చల్) ఆగస్టు 26**

మల్కాజిగిరి ఆనంద్ బాగ్ చౌరస్తా లోని ?శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, పూజారులు ఆయనకు ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ?ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ?ప్రజాప్రతినిధులు ఢ నాయకులు: మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్, పరశురాం రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, చిన్న యాదవ్, చంద్ర మౌళి, ప్రభాకర్ గౌడ్. ?ఇతర ప్రముఖులు: నర్సింగ్, మల్లేష్ యాదవ్, కేబుల్ రమేష్, శ్రీకాంత్, నవీన్, సూరి, బాలకృష్ణ, ఉమేష్, ఉమాపతి, సూర్యకుమారి తదితరులు ఉన్నారు.





## అంబులెన్స్‌లో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన గర్భిణి

- సమయస్ఫూర్తితో స్పందించిన 108 సిబ్బంది - తల్లీబిడ్డ క్షేమం

**నర్సంపేట టౌన్ ఆగస్టు 26 ప్రజా తీర్పు**

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన ఉప్పుల లావణ్యకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 పైలట్ వైనాల నాగరాజు, ఈఎంటి ప్రవీణ్ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని గర్భిణిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తున్నారు. అయితే మార్గమధ్యలో పురిటి నొప్పులు తీవ్రం కావడంతో పరిస్థితిని గమనించిన ఈఎంటి ప్రవీణ్ చాకచక్యంగా స్పందించి, అవసరమైన ప్రాథమిక వైద్య సహాయం అందిస్తూ అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం చేయించారు. లావణ్య పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవం అనంతరం తల్లీబిడ్డలను సురక్షితంగా జి ఎం సి నర్సంపేటకు తరలించారు. ప్రస్తుతం తల్లీబిడ్డల ఆరోగ్య పరిస్థితి క్షేమంగా ఉన్నట్లు సమాచారం. అత్యవసర సమయంలో ఏమాత్రం ఆలస్యం చేయకుండా సమయస్ఫూర్తితో స్పందించి ప్రసవం సురక్షితంగా నిర్వహించిన ఈఎంటి ప్రవీణ్, అలాగే వెంటనే స్పందించి అంబులెన్స్‌ను నడిపించిన పైలట్ వైనాల నాగరాజు సేవలను కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది అభినందించారు. ప్రాణాలను కాపాడటమే కాదు... కొత్త ప్రాణాన్ని సురక్షితంగా ఈ లోకంలోకి తీసుకురావడంలోనూ 108 సేవలు కీలకపాత్ర పోషిస్తున్నాయి.

## టేకులపల్లిలో 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 26**



టేకులపల్లి మండలంలో 108 అంబులెన్స్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీర్‌దీన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ సతీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లోని అత్యవసర పరికరాలు, మందులు, ఆక్సిజన్ సిలిండర్ పనితీరును పరిశీలించారు. వాహన లాగ్‌బుక్, కేస్‌షీట్లు తదితర రికార్డులను తనిఖీ చేసి, అత్యవసర సమయాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. విధుల్లో ఉన్న ఈఎంటి, పైలెట్లకు పలు సూచనలు చేశారు.



## వధూవరులను ఆశీర్వదించిన భారస రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు

**సిద్దిపేట ఆగస్టు 26 (ప్రజా తీర్పు )**

సిద్దిపేట పట్టణ కేంద్రంలోని సీసీ గార్డెన్ లో 23వ వార్డు మాజీ కౌన్సిలర్ నాయకం పుష్పలత-లక్ష్మణ్ కూతురు సౌమ్య-గౌరవ్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు భారస పార్టీ రాష్ట్ర నాయకులు, కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు.. వారాల సురేష్ కుమార్ గత వారం గుండె సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఎన్ జి ఓ . కాలనీ 8వ వార్డు లో ఉన్న వారి నివాసం లో వారల సురేష్ కుమార్ పరమర్శించి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు...

## యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఘనంగా ఒగ్గు కథ యూనివర్స్ 2025 ఆనర్స్ రాష్ట్ర స్థాయి పురస్కారాల ప్రధానం

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఆగస్టు26**



యూనివర్స్ 2025 ఆనర్స్ కార్యక్రమం యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించబడింది. తెలంగాణ వ్యాప్తంగా ఎంపికైన 25 మంది ప్రముఖ ఒగ్గు కథ కళాకారులను వారి కళా సేవలు, అంకితభావం మరియు తరతరాలుగా ఒగ్గు కథను పరిరక్షిస్తూ వస్తున్న కృషికి గుర్తింపుగా ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఒగ్గు కథ చరిత్రలో ఈ కార్యక్రమం ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిందని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అతిథులందరూ 25 మంది ఒగ్గు కథ కళాకారులను ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు. తెలంగాణ సంస్కృతి, చరిత్ర, ఆధ్యాత్మికత మరియు ప్రజల జీవన విధానాన్ని తరతరాలకు చేరవేస్తున్న ఒగ్గు కథ కళాకారులను గుర్తించి గౌరవించడం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. ఒగ్గు కథ వంటి సాంప్రదాయ కళారూపాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా గాడ్స్ ఇన్ ది వాయిస్ అనే ఒగ్గు కథపై రూపొందించిన తొలి డాక్యుమెంటరీ చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ కుమారస్వామి జి. మరియు వారి బృందాన్ని అతిథులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సింగారపు రాజ్ కుమార్, సెలెక్షన్ కమిటీ హెడ్, మాట్లాడుతూ ఒగ్గు కథ కళాకారులకు ఇలాంటి గుర్తింపు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు కళారూపానికి విస్తృత స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు బలగం సుధాకర్ రెడ్డి; ప్రొఫెసర్ వెంకట రమణ, డైరెక్టర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హోటల్ మేనేజ్‌మెంట్, తెలంగాణ ప్రభుత్వం. మెచినేని శ్రీనివాసరావు, చైర్మన్, శ్రీకో ప్రాజెక్ట్స్. డాక్టర్ కుమారస్వామి జి., హెడ్, జీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మీడియా ఆర్ట్స్, హైదరాబాద్. సింగారపు రాజ్ కుమార్, సెలెక్షన్ కమిటీ హెడ్. డాక్టర్ జ్యోతి రెడ్డి దుడిపాల, వ్యవస్థాపకురాలు మరియు డైరెక్టర్, జ్యోతి రెడ్డి ఫౌండేషన్. డాక్టర్ రావుల కృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్; ప్రొఫెసర్ జోలీ పుతుశ్శేరి, హెడ్, సెంటర్ ఫర్ ఫోక్ కల్చర్ స్టడీస్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్; ప్రముఖ టీవీ నటుడు విజయ్ యాదవ్; శివ పాలేపు, ప్రెసిడెంట్, స్టూడెంట్ యూనియన్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్. తెలంగాణ రచయిత, కవి ప్రవీణ్ మాచవరం తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఒగ్గు కథ యూనివర్స్ 2025 ఆనర్స్ కార్యక్రమం తెలంగాణ ఒగ్గు కథ కళాకారుల సేవలను గుర్తించి, గౌరవించి, ఈ సజీవ జానపద కళారూపాన్ని మరింత విస్తృతంగా ప్రచారం చేసే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది.




## గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్

- గీత కార్మికులు, గౌడ సామాజిక వర్గం హక్కుల కోసం నిరంతరం పోరాడుతా

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 26**

టేకులపల్లి: గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ' భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా టేకులపల్లి మండలం బొమ్మనపల్లికి చెందిన బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, రాష్ట్ర సెక్రెటరీ జనరల్ రాగుల సిద్దిరాములు గౌడ్ బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. గత కొంతకాలంగా గీత కార్మికులు, గౌడ కులస్థుల సమస్యల పరిష్కారం కోసం వరప్రసాద్ గౌడ్ చేస్తున్న పోరాటాలను గుర్తించిన రాష్ట్ర కమిటీ ఆయనను జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు పేర్కొంది. గౌడ గీత కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు గౌడ సామాజిక వర్గానికి ఆర్థిక, రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగ రంగాల్లో న్యాయమైన వాటా సాధించేందుకు కృషి చేయాలని సూచించింది. పార్టీలకు అతీతంగా గౌడ సామాజిక వర్గాన్ని ఐక్యం చేసి హక్కుల సాధన కోసం ఉద్యమించాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. నియామకం మూడేళ్లపాటు కొనసాగుతుందని వెల్లడించింది. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వరప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ గౌడ గీత కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిస్వార్థంగా పనిచేస్తానని తెలిపారు.

## తాండూర్ ఐబీలో ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) ఆగస్టు 26**



మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్-ఉన్-నబీ వేడుకలను తాండూర్ ఐబీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూర్ జామా మసీదు నుంచి ప్రారంభమైన మిలాద్ ఊరేగింపు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగుతూ ఐబీ మసీదే మీనార్, తంగళ్లపల్లి మహమ్మదీయ మసీదు వరకు కొనసాగింది. ఊరేగింపులో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి, సోదరభావం, మానవత్వం, ఐక్యత సందేశాలను చాటిచెప్పారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంతో ఐబీ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మార్గమధ్యంలో పలువురు ప్రజలు ఊరేగింపుకు స్వాగతం పలికి ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవంతో సమాజంలో ఐక్యతను మరింత పెంపొందించుకోవాలని పలువురు ఆకాంక్షించారు.

## లక్ష్మీపూర్ రైతు సహకార సంఘం అధ్యక్షుడిగా సంగెపు తిరుపతిరెడ్డి ఘన విజయం

- ప్రత్యర్థిపై 262 ఓట్ల భారీ మెజారిటీతో విజయం

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్ ) ఆగస్టు 26**



జగిత్యాల మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో నిర్వహించిన లక్ష్మీపూర్ రైతు పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్ష ఎన్నికల్లో సంగెపు తిరుపతిరెడ్డి ఘన విజయం సాధించారు. తిరుపతిరెడ్డికి 366 ఓట్లు రాగా, ఆయన సమీప ప్రత్యర్థి ఎడమల మల్లారెడ్డికి 104 ఓట్లు లభించాయి. దీంతో తిరుపతిరెడ్డి 262 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. తిరుపతిరెడ్డిని రైతులు భారీ మెజారిటీతో అధ్యక్షుడిగా ఎన్నుకోవడంతో ఆయన అనుచరులు, మద్దతుదారులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల అనంతరం నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ ఎన్నికల్లో డైరెక్టర్లుగా పన్నాల జీవన్‌రెడ్డి, ఏనుగు నడిపి లక్ష్మారెడ్డి, తీపిరెడ్డి బాపురెడ్డి, ఎడమల జలంధర్‌రెడ్డి, అత్తిని లింగన్న, లక్కం పవన్, గర్వంద చిన్న గంగయ్య, అరిగెల విజయ్‌కుమార్, గోస్కుల మహేష్‌బాబు, మేడిపల్లి లక్ష్మారెడ్డి, మిల్కూరి గంగయ్య, జవ్వాజి గంగాధర్ ఎన్నికయ్యారు. రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధి, రైతులకు మెరుగైన సేవలు అందించే దిశగా నూతన పాలకవర్గం సమష్టిగా కృషి చేయాలని గ్రామ రైతులు ఆకాంక్షించారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**ఎస్ఐ జగదీశ్వర్.**

**హుస్నాబాద్ ఆగస్టు 26 రవీందర్ ప్రజా తీర్పు**



యువత మాదక ద్రవ్యాలు,మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో ఉన్నత భవిష్యత్తును రూపొందించుకోవాలని ఎస్ఐ జగదీశ్వర్ అన్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటలో గత రెండు మూడు రోజులుగా గ్రామానికి చెందిన ఎర్రోజ్ దేవేందర్ అనే గ్రామస్తుడు మద్యం మత్తులో గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాల పరిసర ప్రాంతాల్లో అనుమానస్పదంగా ఇంజక్షన్ సూదులు,పలు రకాల టాబ్లెట్స్ తో తిరుగుతూ కనిపించడంతో బుధవారం గ్రామస్తులు చిగురుమామిడి ఎస్ఐ జగదీశ్వర్ కు సమాచారం అందించగా ఎస్ఐ జగదీశ్వర్ పోలీస్ సిబ్బంది గ్రామానికి చేరుకొని మద్యం మత్తులో ఉన్న దేవేందర్ సంచరించిన ప్రాంతాలను పరిశీలించగా ఇంజక్షన్లు పలు రకాల టాబ్లెట్స్ సంబంధించిన కవర్స్ గుర్తించారు,వాటిని పరిశీలించి దేవేందర్ కు డ్రగ్ పరీక్ష నిర్వహించగా నెగిటివ్ రాగా అక్కడ లభ్యమైన ఇంజక్షన్లు టాబ్లెట్స్ గురించి విచారించి ఆరతీయగా మద్యం మత్తు తగ్గకుండా ఉండటానికి వాడుతున్నాడని తేలింది. ఈ సందర్భంగా ఎస్ఐ జగదీశ్వర్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు లోనై చదువును పక్కన పెట్టి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. యువత ప్రజలు క్రమశిక్షణతో ఉన్నప్పుడు మత్తు పదార్థాల జోలికి వెళ్ళరని అన్నారు. గంజాయి కొకైన్ పొగాకు వంటి మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తూ జీవితాన్ని సర్వనాశనం చేస్తాయన్నారు. మండలంలో ఎక్కడైనా మాదకద్రవ్యాలు మత్తుపదార్థాల సరఫరా జరుగుతున్నట్లు తెలిస్తే మండల ప్రజలు తమకు సమాచారం అందించాలన్నారు.

# నర్సింగ్ రావు పల్లి నల్లవాగు మత్తడి పొంగిపొర్లుతుంది

**నిజాంసాగర్, ఆగస్టు 26( ప్రజా తీర్పు):**







నిజాంసాగర్ మండలం నర్సింగ్‌రావుపల్లి శివారులోని నల్లవాగు మత్తడి భారీ వరద నీటితో ఉధృతంగా పొంగిపొర్లుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో వాగులోకి భారీగా వరద నీరు చేరుతుండటంతో మత్తడిపై నీటి ప్రవాహం మరింత పెరిగింది. దీంతో ఇప్పటికే శిథిలావస్థకు చేరుకున్న మత్తడికి ప్రమాదం పొంచి ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మత్తడి నిర్మాణం పలు చోట్ల దెబ్బతినడంతో భారీ వరద ప్రవాహానికి పెద్దగండ్లు ఏర్పడుతున్నాయి. కుండీల గోడలు కూలిపోవడంతో పాటు బండరాళ్లు సైతం వరద ఉధృతికి కొట్టుకుపోతున్నాయి. మత్తడికి పలుచోట్ల గండ్లు ఏర్పడటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రైతులు భయాందోళన చెందుతున్నారు. వరద ఉధృతి మరింత పెరిగితే మత్తడి పూర్తిగా కొట్టుకుపోయే ప్రమాదం ఉందని వారు పేర్కొంటున్నారు. నల్లవాగు మత్తడి ద్వారా వచ్చే నీటిపై పరిసర ప్రాంతాల్లోని రైతులు పంటల సాగుకు ఆధారపడుతున్నారు. మత్తడి కొట్టుకుపోతే వాగులో వాగులో వచ్చినట్టు వెళ్తూ సాగునీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పంటలకు అవసరమైన నీటి లభ్యతపై ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మత్తడి శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ ఇప్పటివరకు శాశ్వత మరమ్మతులు చేపట్టకపోవడంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే నల్లవాగు మత్తడిని పరిశీలించి, ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి తాత్కాలిక రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా మత్తడికి శాశ్వత మరమ్మతులు చేపట్టి పటిష్టం చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పిఆర్సీ,పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి...

- ప్రభుత్వ ఉద్యోగుల మహాధర్న విజయవంతం చేయాలి...
- పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గోదారి అజయ్.

**హుస్నాబాద్ ఆగస్టు26 రవీందర్ ప్రజా తీర్పు**



చిగురుమామిడి తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల హక్కుల సాధనకు మహా పోరాటం,తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగులు,ఉపాధ్యాయులు,కార్మికులు,పెన్షనర్లు కీలక పాత్ర పోషించారని,రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న వారి సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండటం బాధాకర మని ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా,వినతిపత్రాలు సమర్పించినా,చర్చలు జరిపినా అనేక న్యాయమైన డిమాండ్లు ఇంకా పరిష్కారం కాలేదని పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గోదారి అజయ్ అన్నారు.అందుకే తమ హక్కుల సాధన కోసం ఉద్యమ బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిదని బుధవారం అన్నారు. రెండో పీఆర్సీ అమలులో తీవ్ర జాప్యం ఉద్యోగుల వేతన సవరణ కోసం ఏర్పాటు చేసిన రెండో పీఆర్సీ నివేదిక ఇవ్వకుండా నూతన వేతన స్కేల్స్ ఇప్పటికీ అమలు కాలేదని పెరుగుతున్న ధరలు,జీవన వ్యయం మధ్య ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్నామని అన్నారు.పెండింగ్ లో ఉన్న 6 డీఏలు విడుదల కాకపోవడం వలన ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్లకు రావలసిన అనేక డీఏలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని ద్రవ్యోల్బణం పెరుగుతున్న కాలంలో 6 డీఏలు విడుదల కాకపోవడం కుటుంబాలపై అదనపు భారం మోపుతుందన్నారు.సిపి ఎస్ రద్దు–ఓ.పి.స్ పునరుద్ధరణ ఉద్యోగుల భవిష్యత్తు భద్రత కోసం పాత పెన్షన్ విధానం ఓ.పి.స్ పునరుద్ధరణ అత్యవసరమన్నారు.సిపిఎస్ కింద పదవీ విరమణ చేసిన ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉద్యోగ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా పెండింగ్ బిల్లులు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ వేల కోట్ల రూపాయల ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ బకాయిలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయన్నారు.పదవీ విరమణ చేసిన ఉద్యోగులు తమ హక్కైన బెనిఫిట్స్ కోసం ఎదురు చూడాల్సి వస్తోందని హెల్త్ కార్డులు ఉద్యోగుల ఆరోగ్య భద్రత ఉద్యోగులు,పెన్షనర్లకు నగదు రహిత వైద్యం అందించాల్సిన ఆరోగ్య పథకం పూర్తి స్థాయిలో అమలు కాకపోవడం వల్ల వైద్య ఖర్చులు భారంగా మారాయనేను.పిఆర్సి పెన్షన్స్ స్కీమ్ డిఎలు రాజ్యాంగ బద్దంగా ఉద్యోగులకు రావల్సిన హక్కులన్నారు.తమ హక్కులను సాధించడానికి కరీంనగర్ జిల్లా ఉద్యోగుల తరపున మన గొంతు విప్పుదామని ఇది ఒక్కరి సమస్య కాదని ఉద్యోగుల అందరి సమస్య అని రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు మన పంచాయతీ రాజ్ శాఖ తరపున ప్రతి ఒక్కరు ఐక్యమత్యంగా మన గళం విప్పాలన్నారు.ఉద్యోగుల హక్కుల సాధాన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కదలి రావాలని పిలుపు నిచ్చారు.



# చిగురుమామిడి మండలంలో వరుస దొంగతనాలు, గంజాయి వాడకాన్ని అరికట్టాలి

- నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో డిమాండ్
- ఎస్సై జగదీశ్వర్ కి వినతిపత్రం అందజేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు

**హుస్నాబాద్ ఆగస్టు 26 రవీందర్ ప్రజా తీర్పు**

చిగురుమామిడి మండలంలో పెరుగుతున్న వరుస దొంగతనాలను అరికట్టాలని, గంజాయి తదితర మత్తు పదార్థాల విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శాంతిభద్రతల పరిరక్షణ, రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని కోరుతూ స్థానిక సబ్–ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జగదీశ్వర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సి ఎన్జీవో ప్రతినిధులు మాట్లాడుతూ... మండలంలోని కొండాపూర్, సుందరగిరి, చిగురుమామిడి, ఇందుర్తి మరియు పరిసర గ్రామాల వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, మరియు వ్యవసాయ మోటార్ల కాపర్ వైర్ దొంగతనాలు విపరీతంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల అన్నదాతలు తీవ్ర ఆర్థిక నష్టాలకు గురవుతున్నారని తెలిపారు. అలాగే గ్రామాల్లోని నివాస గృహాలలోనూ వరుస చోరీలు జరుగుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనల మధ్య గడుపుతున్నారని పేర్కొన్నారు. మరోవైపు మండల పరిధిలోని యువత గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవడమే కాకుండా, వ్యసనాల ఖర్చుల కోసం నేరాల బాట పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చిగురుమామిడి మండల గ్రామాలలోని,ప్రధాన కూడళ్లు, గ్రామ సరిహద్దుల్లో తక్షణమే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి వేళల పోలీస్ పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాలని, మత్తు పదార్థాలు విక్రయించే ముఠాలపై కఠిన చర్యలు చేపట్టి, యువతలో మార్పు కోసం అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.వరుస చోరీలకు పాల్పడుతున్న నేరస్థులను త్వరితగతిన గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలి. రైతులు, ప్రజల ఆస్తుల భద్రత దృష్ట్యా పోలీస్ యంత్రాంగం తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెందోట.భూశంకర్ చారి, చిగురుమామిడి మండల అధ్యక్షులు బూర్ల రాజు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సొల్లేటి ఆంజనేయులు, హుస్నాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు ఎదులాపురం నవీన్, ఆర్గనైజేషన్ సెక్రెటరీ గడిపి సంపత్ ,అక్కన్నపేట మండలం కార్యదర్శి చొప్పరి సంపత్, నందకుమార్ ఎర్రోజు సాయి కృష్ణ,మరియు సంస్థ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.



# సారీ ఫంక్షన్ కు హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్

**నర్సంపేట టౌన్ ఆగస్టు 26 ప్రజా తీర్పు ప్రతినిధి**

నర్సంపేట పట్టణ కేంద్రానికి చెందిన ప్రభుత్వ విశ్రాంత ఉపాధ్యాయులు బండారి సరోజిన–బిక్షపతి గౌడ్ ల కుమారుడు జర్నలిస్ట్ బండారి సరిత – సుమంత్ గౌడ్ ల కూతురు ప్రసన్న లక్ష్మి గౌడ్ సారీ ఐఎంఏ ఫంక్షన్ హల్ లో బుధ వారం జరిగింది.ఈకార్యక్రమానికి గౌడ జన హక్కులపోరాటసమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెం ట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై చిన్నారి ప్రసన్న లక్ష్మి గౌడ్ ను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్, పులి రాజు కుమార్ గౌడ్, గాదెం రవి, నరేష్, పిట్టల కుమార్, గొల్లపెల్లి సదాచారి, కమలాకర్, గడ్డం రాజేందర్, గీతాంజలి స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్, పరాచికపు సాధానందం, గణేష్ పాల్గొన్నారు.

# వాతావరణ మార్పుతో అల్లాడుతున్న అన్నదాత

- రైతులకు తక్షణం సహాయం అందించాలి
- ఇస్లావత్ వినోద్ కుమార్

**అశ్వారావుపేట, ఆగస్టు 26, (ప్రజా తీర్పు ):**




వాతావరణంలో వస్తున్న హెచ్చుతగ్గులతో వర్షాలు సక్రమంగా కురవక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అశ్వారావుపేట జనసేన మండల అధ్యక్షుడు ఇస్లావత్ వినోద్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు, విత్తనాలు వేసినా వర్షం లేక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. రైతే దేశానికి వెన్నెముక అని, ఇలాంటి కష్టకాలంలో ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు, పంట నష్టపోయిన రైతులను గుర్తించి తగిన సాయం అందించాలని, రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్ని సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జనసేన పార్టీ ఎప్పుడూ రైతుల పక్షాన ఉంటుందని, రైతు కళ్లల్లో ఆనందం చూడటమే తమ లక్ష్యమని వినోద్ కుమార్ తెలిపారు, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని అన్నదాతలకు అండగా నిలవాలని కోరారు.



# బస్సు ప్రమాదంలో క్షతగాత్రులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పిస్తాం

- బస్సు ప్రమాద స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 26**

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దొరకుంట శివారులో బుధవారం తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందగా, మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. మరో 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ఫ్రెష్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, ఐరన్ లోడ్‌తో వెళ్తున్న లారీని వెనుక నుంచి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కే. నరసింహ కలిసి ప్రమాద స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను స్థానికులను, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రమాదం జరగడం అత్యంత బాధాకరమని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కోదాడ ఆసుపత్రికి, తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులు, వారి కుటుంబ సభ్యులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సంఘటన ప్రాంతంలో స్థానిక పోలీస్ అధికారులు, రెవెన్యూ , వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వీసా ఇంటర్వ్యూలు ఆపేసిన అమెరికా

డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాలు, కాన్సులేట్లలో వీసా అపాయింట్‌మెంట్లు, ఇంటర్వ్యూలను నిలిపివేసింది. వలసలపై కఠిన నియమాలు అమలు చేయడంలో భాగంగానే అపాయింట్‌మెంట్లను నిలిపివేసినట్టు యూఎస్ విదేశాంగశాఖ ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని అమెరికా రాయబార కార్యాలయాల్లోని వీసా అధికారులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, అందుకే వీసా ఇంటర్వ్యూలను నిలిపివేసినట్టు యూఎస్ విదేశాంగశాఖ ప్రకటించింది. అమెరికా ప్రభుత్వ ప్రజా సంక్షేమ ప్రయోజనాలపై ఆధారపడే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు వీసా అధికారులకు శిక్షణ ఇస్తున్నట్టు అమెరికా తెలిపింది. ఇప్పటికే వీసాల కోసం ఐప్లై చేసుకున్న వారికి ఇంటర్వ్యూ రీ షెడ్యూల్ చేసినట్టు మెయిల్స్ ద్వారా సమాచారం వెళ్లింది. తాత్కాలిక వీసాలపై వచ్చి శాశ్వతంగా అమెరికాలోనే ఉండిపోవాలి అనుకునేవారి వీసాలను గుర్తించి రద్దు చేసే ప్రక్రియను కూడా ట్రంప్ ప్రభుత్వం చేపట్టింది. ఇందులో దాదాపు 2లక్షలకు పైగా వీసాలు రద్దయ్యే అవకాశం ఉన్నది. అమెరికా వీసా ఇంటర్వ్యూలను ఆపేయడంతో అత్యవసరంగా చదువులు, ఉద్యోగాల కోసం ఐప్లై చేసుకున్న వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో అమెరికా ఉద్యోగాలు విదేశాలకు తరలిపోతాయని ఇండియన్–అమెరికన్ అడ్వొకసీ గ్రూప్ హెచ్చరించింది.

# నర్సంపేటలో రాయ్ ఫిట్నెస్ స్టూడియో వద్ద ఘనంగా తీజ్ పండుగలో ధమోలి(గన్ గోర్ )కార్యక్రమం

**నర్సంపేట ఆగస్టు 26(ప్రజా తీర్పు ప్రతినిధి ):**

నర్సంపేట: తీజ్ పండుగలో భాగంగా నర్సంపేట పట్టణంలోని ద్వారకాపేట రోడ్‌లో గల రాయ్ ఫిట్నెస్ స్టూడియో వద్ద ధమోలి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గోర్ (బంజారా) సంప్రదాయాలు, ఆచారాలను ప్రతిబింబించేలా ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తల్లిదండ్రుల కడుపులో జన్మించిన ప్రతి మనిషి ఒకరోజు గిట్టక తప్పదనే జీవిత సత్యాన్ని ప్రజలకు తెలియజేస్తూ, “పుట్టుక నీది.. చావు నీది.. బ్రతుకంతా సమాజానికి” అనే సందేశంతో ధమోలి కార్యక్రమాన్ని నిర్వహించారు. జీవిత ప్రయాణంలో ఎదురయ్యే సుఖదుఃఖాలు, కష్టసుఖాలు, పుట్టుక నుంచి మరణం వరకు మనిషి సాగించే జీవన ప్రయాణం గురించి చైతన్యం కల్పించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రాగడి మట్టితో వృద్ధుల ఆకృతులను పోలిన మట్టి బొమ్మలను తయారు చేసి, వాటిని దేవతా స్వరూపాలుగా భావించి అమ్మాయిలు భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉన్నారు. అనంతరం మట్టి బొమ్మలను అంగరంగ వైభవంగా ఊరేగింపుతో తీజ్ వేదిక వద్దకు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం మట్టి బొమ్మలను సంప్రదాయ పద్ధతిలో ఖననం చేశారు. కార్యక్రమంలో మహిళలు, యువతులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ నృత్యాలు, పాటలతో సందడి చేశారు. ధమోలి కార్యక్రమం ద్వారా బంజారా సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు యువతలో సామాజిక చైతన్యం పెంపొందించాలనే సందేశాన్ని నిర్వాహకులు అందించారు. ఈ కార్యక్రమం లో గోర్ గౌరవ నాయకులు,సభ్యులతో పాటు గోర్ సేన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మీడియా వింగ్ ఇంచార్జ్ భూక్యా వెంకన్న రాథోడ్, గోర్ శిక్వాడి అధ్యక్షుడు బాబు, నర్సంపేట ఉపాధ్యక్షుడు బోడ సురేష్ నాయక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బానోత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.













# కేంద్ర ఖజానాకు కాసుల గలగల

- డిజిన్వెస్ట్‌మెంట్‌తో 52,716 కోట్ల నిధులు జమ
- ఐదునెలల్లో తొమ్మిది పీఎస్‌యూల్లో వాటా విక్రయం

ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్మేస్తున్న నరేంద్ర మోదీ సర్కార్ ఖజానా కాసుల గలగలలాడుతున్నది. గత కొన్నేండ్లుగా సార్వత్రిక బడ్జెట్‌లో పెట్టుకున్న లక్ష్యాలకు చేరుకో లేకపోతున్న సర్కార్..ఈసారి మాత్రం తన పంథాను మార్చుకున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పెట్టుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి పీఎస్‌యూల్లో వాటాల విక్రయాన్ని స్పీడ్ పెంచింది. గడిచిన ఐదు నెలల్లోనే ఏకంగా పది సంస్థల వాటాలను విక్రయించింది. 2026-27లో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు తొమ్మిది సంస్థల్లో వాటాలను తగ్గించుకోవడంతో రూ.50 వేల కోట్లకు పైగా నిధులను సమీకరించింది. ప్రస్తుత సంవత్సరానికి ప్రవేశపెట్టిన సార్వత్రిక బడ్జెట్‌లో రూ.80 వేల కోట్లు లక్ష్యంగా పెట్టుకున్న సర్కార్..దీంట్లో సగం కంటే ఎక్కువగా నిధులు సమీకరించినట్లు అయింది. ఇప్పటి వరకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోల్ ఇండియా, ఎన్‌హెచ్‌పీసీ, ఎన్ఎల్‌సీ ఇండియా, జీఐసీ, ఐఆర్ఎఫ్‌సీ, ఎల్ఐసీల్లో వాటాలను అమ్మేయడంతో రూ.52,716 కోట్ల నిధులు సమకూరాయి. వీటిలో ఎనిమిది సంస్థల్లో ఆఫర్ ఫర్ సేల్(ఓఎఫ్ఎస్) రూట్‌లో వాటాలను విక్రయించిన కేంద్ర సర్కార్..మరో ఎస్‌యూయూటీఐ సంస్థలో రెమిటెన్స్ ద్వారా నిధుల సమకూరాయి.


### హిందుస్థాన్ కాపర్‌లోనూ..

హిందుస్థాన్ కాపర్‌లో ఆఫర్ ఫర్ సేల్(ఓఎఫ్ఎస్) ద్వారా వాటాను విక్రయించడంతో కేంద్రానికి రూ.3 వేల కోట్ల వరకు నిధులు జమకూరాయి. రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి వచ్చిన విశేష స్పందన రావడంతో వల్లనే అనుకున్న లక్ష్యాన్ని అధిగమించినట్టు దీపం కార్యదర్శి అరునీష్ చావ్లా తెలిపారు. ఓఎఫ్ఎస్ రూట్‌లో ఆరు శాతానికి సమానమైన 5.8 కోట్ల షేర్లను విక్రయించింది. షేరును రూ.514 చొప్పున రెండు రోజుల పాటు జరిగిన ఓఎఫ్ఎస్ చివరి రోజు రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి విశేష స్పందన లభించిందని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం సంస్థలో కేంద్ర ప్రభుత్వం 66.14 శాతం వాటా కలిగివున్నది. ఇప్పటి వరకు ఆరు పీఎస్‌యూఈల్లో ఓఎఫ్ఎస్ ద్వారా రూ.18 వేల కోట్లకు పైగా నిధులు సమీకరించింది. దీంతోపాటు ఆస్తుల నగదీకరణను స్పీడ్ పెంచింది.

### మోదీ హయాంలో పీఎస్‌యూల్లో వాటాల ఉపసంహరణలు

ఆర్థిక సంవత్సరం : సమీకరణ (రూ.కోట్లలో)

2014-15 : 24,349 | 2015-16 : 24,058
2016-17 : 46,378 | 2017-18 : 1,00,642
2018-19 : 87,513 | 2019-20 : 50,300
2020-21 : 32,886 | 2021-22 : 13,534
2022-23 : 35,294 | 2023-24 : 12,504
2024-25 : 7,810 | 2025-26 : 26,554




# పెట్ ఫుడ్ మార్కెట్లోకి విప్రో కన్స్యూమర్

పెంపుడు జంతువుల ఆహార పదార్థాల మార్కెట్లోకి విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ ప్రవేశించింది. స్నజల్స్ పేరుతో న్యూట్రిషన్ బ్రాండ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. భారత్‌లో అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్న జంతువుల ఆహార పదార్థాల మార్కెట్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలనే ఉద్దేశంతో ప్రవేశించినట్టు కంపెనీ ప్రెసిడెంట్ అనిల్ చౌగ్ తెలిపారు. ప్రస్తుతం రూ.5,500 కోట్ల స్థాయిలో ఉన్న పెట్ ఫుడ్ మార్కెట్ విలువ ప్రతియేటా 10-12 శాతం వృద్ధితో వచ్చే ఐదేండ్లలో రూ.20 వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉందన్నారు.

## బోల్ట్ నుంచి రెండు స్మార్ట్‌ఫోన్లు విడుదల..

ఇంతకాలం స్మార్ట్ డివైజ్‌లకే పరిమితమైన బోల్ట్ సంస్థ ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ మార్కెట్లోకి అడుగుపెట్టింది. ఈ సంస్థ నుంచి తొలిసారిగా రెండు స్మార్ట్‌ఫోన్లు విడుదలయ్యాయి. ఒక 4జీ, ఒక 5జీ ఫోన్‌ను సంస్థ లాంచ్ చేసింది. అవి బోల్ట్ ఏస్ 5జీ, బోల్ట్ ఎవో 4జీ. ఈ రెండు ఫోన్లు ఎంట్రీ లెవల్ ధరల్లోనే ఉండటం విశేషం. తక్కువ ధరలో, బేసిక్ ఫీచర్లతో 4జీ లేదా 5జీ ఫోన్లు కావాలనుకునే వారు వీటిపై ఓ లుక్కేయొచ్చు. సెప్టెంబర్ 1 నుంచి ఈ ఫోన్లు ఫ్లిప్‌కార్ట్‌లో సేల్‌కు అందుబాటులో ఉంటాయి. ఈ రెండు ఫోన్లకు సంబంధించిన కీలక ఫీచర్లు, ఇతర వివరాలివి.

### బోల్ట్ ఏస్ 5జీ

6.79 అంగుళాల హెచ్‌డీం ఎల్‌సీడీ డిస్‌ప్లే, 600 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, 120 హెర్జ్ రిఫ్రెష్‌రేట్, యునిసాక్ టీ8200 ప్రాసెసర్, ఆండ్రాయిడ్ 16 ఓఎస్, బిల్ట్ ఇన్ జెమిని ఏఐ, 5,47,000 అన్టుటు స్కోర్, 6,000 ఎంఏహెచ్ బ్యాటరీ, 18 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్, 4జీబీం128జీబీ, 6జీబీం128జీబీ, 8జీబీం128జీబీ, 1టీబీ ఎక్స్‌పాండబుల్, 64 ఎంపీ ఏఐ కెమెరా, 8 ఎంపీ సెల్ఫీ కెమెరా, ఫేస్ అన్‌లాక్, సైడ్ ఫింగర్‌ప్రింట్ వంటి ఫీచర్లున్నాయి. ధరలు వేరియెంట్‌ను బట్టి రూ.12,999/ రూ.13,999/ రూ.14,999. ఆర్కిటిక్ వైట్, బర్గాండి బ్లిస్, ఫారెస్ట్ గ్రీన్, లావెండర్ బ్లూమ్, మిడ్‌నైట్ బ్లాక్, స్కై బ్లూ కలర్స్‌లో లభ్యం.

### బోల్ట్ ఎవో 4జీ

6.79 అంగుళాల హెచ్‌డీం ఎల్‌సీడీ డిస్‌ప్లే, 600 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, 120 హెర్జ్ రిఫ్రెష్‌రేట్, యునిసాక్ టీ7250 ప్రాసెసర్, ఆండ్రాయిడ్ 16 ఓఎస్, బిల్ట్ ఇన్ జెమిని ఏఐ, 6,000 ఎంఏహెచ్ బ్యాటరీ, ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్,.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుంది





- పేదల మొహంలో చిరునవ్వు చూడటమే మా ప్రజా ప్రభుత్వ ధ్యేయం..
- ప్రభుత్వ పథకాల అమలుకు ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదు
- అర్హులైన లబ్ధిదారుల ఇంటికి సంక్షేమ ఫలాలు చేర్చే బాధ్యత నాది
- గ్రామంలో ఇల్లు లేని వారందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 26**


బుధవారం ఆత్మకూర్(ఎస్) మండలంలోని కోటి నాయక్ తండ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు రామచంద్రారెడ్డి గారితో కలిసి గ్రామ ఉపసర్పంచ్ బాణోత్ సుశీల - పూల్ సింగ్, బోడ గీత జగ్గు గార్ల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కలలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సొంతిల్లు లేక అద్దె ఇళ్లలో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఇప్పుడు ఇంద్రమ్మ ఇళ్ల పథకం ద్వారా గౌరవప్రదమైన జీవనం అందుతోందన్నారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి ఒక భద్రత, ఒక ఆత్మగౌరవం. ఆ గౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అందించేందుకు కట్టుబడి ఉంది అని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల మంజూరు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇళ్లు అందజేస్తూ సొంతింటి కలలను నిజం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని స్పష్టం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలు మహిళల ఆర్థిక సాధికారత కోసం మహాలక్ష్మి పథకం, రైతులకు రైతు భరోసా, ఉచిత విద్యుత్, గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500కే గ్యాస్ సిలిండర్, యువతకు ఉపాధి అవకాశాలు వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి హామీని అమలు చేస్తున్నామని, పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని సర్వోత్తమ్ రెడ్డి గారు స్పష్టం చేశారు. అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ వీరన్న నాయక్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ నాయకులు రాజేష్ నాయక్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు కాసాని పాపయ్య గౌడ్, సర్పంచులు బిచ్చు నాయక్, కృష్ణ నాయక్, సైదులు, ఏనుబాముల సర్పంచ్ సైదులు,వగ్గు జానకమ్మ వెంకన్న,మండల కాంగ్రెస్ నాయకులు జమండ్ల సత్యనారాయణ రెడ్డి, నోముల వెంకన్న, శంకర్, సతీష్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు మల్సూర్ నాయక్, శేఖర్, బిక్కు, లక్ష్మణ్ జి, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ చింతమళ్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్, నరేందర్ నాయుడు, చెంచల నిఖిల్, నాగు నాయక్, పడిదల రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 10 లక్షల కోట్లకు గృహ రుణాలు ఎస్బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి వెల్లడి



ఎస్బీఐ గృహ రుణాలపై ప్రత్యేక దృష్టి సారించింది. దేశీయంగా గృహ రుణాలకు పెరుగుతున్న డిమాండ్‌తో ప్రస్తుత త్రైమాసికంలోనే గృహ రుణాల మంజూరు రూ.10 లక్షల కోట్ల మైలురాయిని అధిగమించే అవకాశాలున్నాయని ఎస్బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి తెలిపారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో గృహ రుణాలు రూ.9 లక్షల కోట్లు దాటాయి. దేశవ్యాప్తంగా మంజూరు అవుతున్న గృహ రుణాల్లో బ్యాంక్ వాటా 28 శాతంగా ఉన్నదని, దీంతో ఈ విభాగంపై ప్రత్యేక దృష్టి సారించినట్టు చెప్పారు. వేగవంతంగా గృహ రుణాలను మంజూరు చేయడానికి దేశవ్యాప్తంగా 460 ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేసినట్టు, తద్వారా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నదని ఆయన చెప్పారు. పారదర్శకత, డాక్యుమెంటేషన్, బిల్డర్ల నేపథ్య పరిశీలన వంటి బ్యాంక్ ప్రక్రియలపై వినియోగదారులు నమ్మకాన్ని ఉంచడం వల్లనే ఇది సాధ్యమవుతున్నదన్నారు. రూ.30 లక్షల కోట్లకు పైగా ఉన్న గృహ రుణాల మార్కెట్ ప్రతియేటా రెండంకెల వృద్ధిని నమోదు చేసుకుంటున్నదని, అలాగే దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకంగా మారిందన్నారు.

# ప్రభుత్వాలు అప్రమత్తం కాకపోతే ఏఐతో భారీ ప్రమాదం.. హెచ్చరించిన బిల్ గేట్స్



వేగంగా విస్తరిస్తున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు (వీఱఛతీశీంశీట్ టశీబఅనవతీ) బిల్ గేట్స్ (దీఱశ్రీశ్రీ +ఖీవం) అంతర్జాతీయ సమాజానికి తీవ్ర హెచ్చరికలు చేశారు. ప్రభుత్వాలు గనుక త్వరితగతిన అప్రమత్తమై నిబంధనలు తీసుకురాకపోతే మానవ సమాజానికి భారీ ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. గత సాంకేతిక విప్లవాలు ఉద్యోగ అవకాశాలను పెంచినప్పటికీ, ఏఐ విప్లవం మాత్రం అందుకు పూర్తి భిన్నమైనదని గేట్స్ స్పష్టంచేశారు. ఏఐ వల్ల అనేక ఉద్యోగాలు శాశ్వతంగా కనుమరుగైపోతాయని, కేవలం కొన్ని రంగాలు మాత్రమే మానవులకు ఉపాధిని ఇవ్వగలవని తెలిపారు. ఏఐ కోడింగ్ సామర్థ్యాలు తనను ఎంతగానో ఆశ్చర్యపరిచాయని, నిపుణులైన మనుషుల కంటే మెరుగ్గా పనిచేస్తున్న ఈ సాంకేతికతవల్ల సమీప భవిష్యత్తులోనే ఉపాధి రంగంలో తీవ్ర సంక్షోభం రానుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఏఐ కంపెనీలు దీనివల్ల వచ్చే ముప్పును తక్కువ చేసి చూపిస్తున్నాయని, పెట్టుబడులు తగ్గిపోతాయనే భయంతో అసలు ఆందోళనలను బహిరంగంగా అంగీకరించడం లేదని విమర్శించారు. మనుషుల ఉపాధిని కాపాడేందుకు గేట్స్ కొన్ని సంచలనాత్మక ప్రతిపాదనలు చేశారు.



# హైదరాబాద్‌లో ఆక్టేవ్ టెక్నాలజీ సెంటర్

### 2 వేల మంది సిబ్బందిని నియమించుకోనున్న సంస్థ

అమెరికాకు చెందిన ఇండస్ట్రియల్ టెక్నాలజీ సేవల సంస్థ ఆక్టేవ్ ఇంటెలిజెన్స్..హైదరాబాద్‌లో టెక్నాలజీ, ఇన్నోవేషన్ సెంటర్‌ను నెలకొల్పింది. హైటెక్ సిటీలో 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అంతర్జాతీయ కంపెనీలకు తొలి ప్రాధాన్యంగా హైదరాబాద్ మారిపోయిందని, తమ జీసీసీని ఇక్కడే ప్రారంభిస్తున్నాయని, గడిచిన ఏడాదికాలంలో 75 సంస్థలు ఇక్కడ జీసీసీలను నెలకొల్పాయన్నారు. వచ్చే ఏడాది మరో 100కి పైగా జీసీసీల ఏర్పాటు చేసేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ శేఖర్ కొనిదెన మాట్లాడుతూ.. రాబోయే సంవత్సరాల్లో 2 వేల మంది ఇంజినీర్లకు విస్తరించే ప్రణాళికలో ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్టు, దీంతో సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, ఏఐ, డాటా, క్లౌడ్ వంటి నూతన టెక్నాలజీ సేవలను అంతర్జాతీయ క్లయింట్లకు ఇక్కడి నుంచే అందించనున్నట్టు చెప్పారు.

### రాష్ట్రంలో స్కిల్లింగ్ ఎకోసిస్టమ్ బలోపేతం

రాష్ట్రంలో పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య అంతరాన్ని తగ్గించాలనే సంకల్పంతో స్కిల్లింగ్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో బోయింగ్ ఎల్ఎల్ఎఫ్, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (సీఐటీడీ) సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన 'బోయింగ్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్'ను విజయవంతంగా పూర్తి చేసిన యువత, దివ్యాంగులు, వెటరన్స్‌కు ఆయన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెక్నాలజీ, ఏఐ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కూడా ఎప్పటికప్పుడు మారుతున్నాయన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీ ద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్టు శ్రీధర్‌బాబు చెప్పారు. పరిశ్రమ ఆధారిత శిక్షణ అందించేందుకు ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

# పోటెత్తిన అమ్మకాలు

### సెన్సెక్స్ 183, నిఫ్టీ 126 పాయింట్ల పతనం



దేశీయ స్టాక్ మార్కెట్లు మరింత నష్టపోయాయి. ఇంట్రాడేలో భారీగా లాభపడిన సూచీలకు మధ్యాహ్నం తర్వాత అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు మదుపర్లను అమ్మకాలు వైపు నడిపించాయి. ఫలితంగా చివరి గంటలో మదుపర్లు అమ్మకాలకు మొగ్గుచూపడంతో సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. ప్రధానంగా బ్లూచిప్ సంస్థల షేర్లతోపాటు ఐటీ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడం సూచీలను కిందికు దించాయి. ఇంట్రాడేలో 300 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 183.15 పాయింట్లు కోల్పోయి 77,472.94 వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ సైతం 126.80 పాయింట్లు పతనం చెంది 24,207.75 వద్ద స్థిరపడింది. 30 షేర్ల ఇండెక్స్ సూచీల్లో ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, లార్సెన్ అండ్ టుబ్రో, పవర్ గ్రిడ్, టెక్ మహీంద్రా, ఎన్‌టీపీసీ, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు భారీగా నష్టపోయాయి. కానీ, కొటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంక్, టాటా స్టీల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ప్రారంభ లాభాలు ఆవిరయ్యాయని, ఐటీ, ఎఫ్ఎంసీజీ, వాహన, కన్స్యూమర్ డ్యూరబుల్ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయని జియోజిట్ ఫైనాన్షియల్ రీసర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ 3 శాతం తగ్గి 85.96 డాలర్లకు పడిపోయినప్పటికీ సూచీలు నష్టపోవడం విశేషం. రంగాలవారీగా టెలికాం సూచీ 1.35 శాతం పతనం చెందగా, ఐటీ 1.05 శాతం, ఫోకస్డ్ ఐటీ, యుటిలిటీస్, పవర్, రియల్టీ రంగ సూచీలు నష్టపోయాయి. కానీ, మెటల్, కమోడిటీస్, బ్యాంకింగ్ సూచీలు లాభాల్లో ముగిశాయి.

# అలా ఆఖరి రోజుకు.. రెండో టెస్టులో గెలుపు ముంగిట భారత్

- తొలి ఇన్నింగ్స్‌లో లంక 290 ఆలౌట్
- ఫాలోఆన్‌లో 229/6తో ఎదురీత
- పసిందు, కమిందు రాణించినా ఓటమి బాటలోనే



శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసి వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో ముందంజ వేయడానికి భారత్ రంగం సిద్ధం చేసుకుంది. ఫాలోఆన్‌లో పడినా మంచి పోరాటపటిమ ప్రదర్శించిన శ్రీలంక ఆఖరి రోజుకు తీసుకెళ్లిన రెండో టెస్టులో గెలుపు ముంగిట నిలిచింది. అద్భుతం చేస్తేనో.. వరుణుడు ఆదుకుంటేనో తప్ప లంకకు ఓటమి ఖాయమే. ఓవర్‌నైట్ స్కోరు 265/8 నాలుగో రోజు, బుధవారం ఆట కొనసాగించిన ఆతిథ్య జట్టు మరో 25 పరుగులే చేసి తొలి ఇన్నింగ్స్‌లో 290 వద్ద ఆలౌటైంది. సోనల్ దినుషా (103) శతకం సాధించినా జట్టుకు ఫాలోఆన్ తప్పించలేకపోయాడు.

ఫలితంగా 213 పరుగుల లోటు స్కోరుతో ఫాలోఆన్‌తో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన లంక వర్షం కారణంగా ముందుగానే ముగిసిన నాలుగో రోజు ఆట చివరకు 229/6తో ఓటమికి ఎదురీదుతోంది. పసిందు సూర్యబండార (173 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్‌తో 92), కమిందు మెండిస్ (55) అర్ధ శతకాలతో ఆతిథ్య జట్టును ఆదుకునే ప్రయత్నం చేసినా భారత బౌలర్లు కీలక సమయాల్లో వికెట్లు తీసి దెబ్బకొట్టారు. మానవ్ సుతార్ (2/81) రెండు వికెట్లతో రాణించాడు. ప్రస్తుతం తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో దినుషా (7 బ్యాటింగ్), కేశర నువంతా (3 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. చేతిలో మరో 4 వికెట్లు ఉండగా.. లంక 16 పరుగుల ఆధిక్యంలో మాత్రమే ఉంది. కొలంబోలో గురువారం కూడా వర్ష సూచన ఉంది. అయితే, ఒక సెషన్ ఆట సాధ్యమైనా భారత్ గెలుపు లాంఛనం పూర్తి చేసే అవకాశం ఉంది.

## దినుషా శతకం..

మూడో రోజు చివర్లో భారత బౌలర్లను విసిరిగించిన లంక టెయిలెండర్లు నాలుగో రోజు త్వరగానే తలవంచారు. యువ ఆల్‌రౌండర్ దినుషా వరుసగా రెండో మ్యాచ్‌లోనూ శతకంతో సత్తా చాటాడు. ఆరంభంలోనే స్పిన్నర్ సారాంశ్ బౌలింగ్‌లో సిక్స్, ఫోర్‌తో 90ల్లోకి వచ్చిన అతను.. ప్రసిద్ధ్ ఓవర్లో మరో బౌండరీతో 147 బంతుల్లో వంద మార్కు దాటాడు. అతనితో కలిసి తొమ్మిదో వికెట్‌కు 58 పరుగులు జోడించిన లాహిరు కుమార (12)ను ఔట్ చేసిన సారాంశ్ టెస్టుల్లో వికెట్ల ఖాతా తెరిచాడు. ఆ వెంటనే కేఎల్ రాహుల్ పట్టిన క్యాచ్‌తో దినుషాను కూడా పెవిలియన్ చేర్చి లంక తొలి ఇన్నింగ్స్‌ను ముగించాడు. భారత కెప్టెన్ గిల్ లంకను ఫాలోఆన్ ఆడించేందుకే మొగ్గు చూపాడు.

## పసిందు, కమిందు పోరాడినా



భారీ లోటు స్కోరుతో రెండో ఇన్నింగ్స్‌కు వచ్చిన ఆతిథ్య జట్టుకు నాలుగో ఓవర్లోనే పేస్ లీడర్ సిరాజ్ షాకిచ్చాడు. అతని బౌలింగ్‌లో అనవసర పుల్ షాట్ ఆడిన ఓపెనర్ ఉదార (3).. సారాంశ్‌కు సింపుల్ క్యాచ్ ఇచ్చాడు. వన్‌డౌన్‌లో వచ్చిన పసిందుకు అదృష్టం కలిసొచ్చింది. 17, 21 పరుగుల వ్యక్తిగత స్కోర్ల వద్ద ఔటయ్యే ప్రమాదం తప్పించుకున్నాడు. సుతార్ వేసిన 11వ ఓవర్లో అతను ఇచ్చిన క్యాచ్‌ను సిరాజ్ డ్రాప్ చేశాడు. బంతిని అందుకునే సమయంలో కింద పడిన అతను నొప్పితో గ్రౌండ్ వీడాడు. కాసేపటికే జడేజా బౌలింగ్‌లో ఇచ్చిన టఫ్ క్యాచ్‌ను ప్రసిద్ధ్ డ్రాప్ చేశాడు. వీటిని సద్వినియోగం చేసుకున్న అతను ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లగా.. భారీ షాట్లతో ఎదురుదాడికి దిగిన మరో ఓపెనర్ కమిల్ మిషార (32)ను మంచి టర్నింగ్ బాల్‌తో జడేజా ఎల్బీ చేశాడు. కమిందు మెండిస్ తోడుగా 83/2 స్కోరుతో తొలి సెషన్‌ను ముగించిన పసిందు లంచ్ బ్రేక్ నుంచి వచ్చిన వెంటనే అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో కమిందు భారీ షాట్లతో అలరించాడు. సుతార్‌ను టార్గెట్ చేసి రెండు సిక్సర్లు కొట్టాడు. పేసర్ ప్రసిధ్ ఓవర్లో సిక్స్‌తో అర్ధ శతకం పూర్తి చేశాడు. అతని స్ఫూర్తితో పసిందు కూడా వరుస బౌండరీలతో జోరు పెంచడంతో మరో వికెట్ పడకుండా లంక రెండో సెషన్ ముగించేలా కనిపించింది. కానీ, డ్రింక్స్ తర్వాత ప్రసిద్ధ్ కృష్ణ, కెప్టెన్ గిల్ కలిసి భారత్‌కు కీలక బ్రేక్ ఇచ్చాడు. ఓవర్ ది వికెట్ ప్రసిధ్ వేసిన ఊరించే షార్ట్ బాల్‌కు కమిందు ఇచ్చిన క్యాచ్‌ను గిల్ వెనక్కుపరుగెడుతూ అద్భుతంగా అందుకోవడంతో మూడో వికెట్‌కు 115 పరుగుల భారీ భాగస్వామ్యం ముగిసింది. వేగం తగ్గించిన పసిందు.. కెప్టెన్ ధనంజయ డిసిల్వా (23) క్రీజులో కుదురుకోవడంతో ఓ దశలో 209/3తో ఆతిథ్య జట్టు పోటీలోకి వచ్చేలా కనిపించింది. కానీ, మూడో సెషన్‌లో భారత బౌలర్లు మళ్లీ పుంజుకున్నారు. సుతార్ బౌలింగ్‌లో ఇన్‌సైడ్ ఎడ్జ్‌తో స్లిప్‌లో పడిక్కల్‌కు క్యాచ్ ఇచ్చి కెప్టెన్ ధనంజయ వెనుదిరిగాడు. కెరీర్‌లోతొలి శతకం దిశగా దూసుకెళ్తున్న పసిందును సుతార్ తెలివైన వైడ్ బాల్‌తో స్టంపౌట్ చేశాడు. కాసేపటికే డిక్‌వెలా (6)ను సారాంశ్ ఎల్బీ చేయడంతో 218/6తో డీలా పడ్డ లంక నాలుగో రోజే ఆలౌటయ్యేలా కనిపించింది. కానీ, భారత బౌలర్లు జోరు మీద ఉన్న దశలో భారీ వర్షం రావడంతో గంట ముందే ఆట ముగిసింది.

**సంక్షిప్త స్కోర్లు**

**భారత్ తొలి ఇన్నింగ్స్: 503/9 డిక్లేర్డ్; శ్రీలంక తొలి ఇన్నింగ్స్: 89.4 ఓవర్లలో 265/8 (దినుషా 103, పసిందు 80, ప్రసిద్ధ్ 3/52, సుతార్ 3/85); శ్రీలంక రెండో ఇన్నింగ్స్ (ఫాలోఆన్): 72.4 ఓవర్లలో 229/6 (పసిందు 92, కమిందు 55, సుతార్ 2/81).**



## బోల్ట్ కంటే వేగంగా.. వంద మీటర్ల రేసును 8.86 సెకన్లలోనే పూర్తిచేసిన హ్యూమనాయిడ్ రోబో

బీజింగ్ : ప్రపంచ దేశాలు పోటీపడే ఒలింపిక్స్‌లో నిర్వహించే పరుగు పందేల్లో జమైకన్ చిరుత ఉసేన్ బోల్ట్‌ది ప్రత్యేక స్థానం. మరీ ముఖ్యంగా వంద మీటర్ల రేసులో అతడి రికార్డును అధిగమించే సంగతి పక్కనబెడితే ఆ దరిదాపుల్లోకి రావడానికి కూడా ప్రత్యర్థులు సాహసించరు. 2009లో బోల్ట్.. 100 మీటర్ల రేసును 9.58 సెకన్లలో పూర్తిచేసి రికార్డు నెలకొల్పగా ఇన్నాళ్లూ చెక్కుచెదరకుండా ఉన్న ఆ ఘనతను ఇప్పుడొక మరమనిషి అధిగమించింది. చైనాలో జరుగుతున్న వరల్డ్ హ్యూమనాయిడ్ రోబో గేమ్స్‌లో భాగంగా మంగళవారం జరిగిన పోటీల్లో చైనాకు చెందిన టియాన్‌గాంగ్ అల్ట్రా రూపొందించిన ఒక రోబో.. వంద మీటర్ల రేసును బోల్ట్ కంటే వేగంగా ఏకంగా 8.64 సెకన్లలోనే పూర్తిచేయడం గమనార్హం. ఇవే క్రీడల్లో మూడు రోజుల క్రితం ఒక రోబో.. ఇదే రేసును 9.39 సెకన్లలో పూర్తిచేసిన రికార్డును అల్ట్రా రోబో బద్దలుకొట్టింది. ఈ పోటీల్లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 2 వేల రోబోలు పాల్గొంటున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఐదు రోజుల పాటు సాగే ఈ గేమ్స్‌లో రన్నింగ్ రేసులే గాక టేబుల్ టెన్నిస్, సాకర్ వంటి ఇతర క్రీడలనూ రోబోలతో ఆడిస్తుండటం విశేషం.



## సెమీస్‌కు నార్త్ జోన్

దులీప్ ట్రోఫీలో నార్త్‌జోన్ సెమీస్‌కు దూసుకెళ్లింది. బెంగళూరు వేదికగా జరిగిన రెండో క్వార్టర్స్‌లో నార్త్.. వెస్ట్‌జోన్‌పై 52 పరుగుల తేడాతో గెలుపొందింది. ఆఖరి రోజు వెస్ట్ విజయానికి 67 రన్స్ అవసరం కాగా రుతురాజ్ గైక్వాడ్ సేన ఓవర్‌నైట్ స్కోరు(220)కు మరో 14 పరుగులు మాత్రమే జోడించి 234కు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు తీసిన అబిద్ ముస్తాక్.. రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు పడగొట్టి నార్త్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈనెల 30 నుంచి మొదలయ్యే సెమీఫైనల్ మ్యాచుల్లో భాగంగా తొలి సెమీస్‌లో సెంట్రల్ జోన్.. ఈస్ట్‌తో తలపడాల్సి ఉండగా రెండో పోరులో సౌత్, నార్త్ జోన్‌లు ఢీకొననున్నాయి.



## కెరీర్‌ను మలుపుతిప్పిన అవకాశం





ఒక్కోసారి మనం చేసే చిన్న ప్రయత్నాలే జీవితాన్ని కొత్త మార్గంలో నడిపిస్తాయి. తన సినీ ప్రయాణాన్ని కూడా ఓ చిన్న సంఘటనే మలుపుతిప్పిందని చెప్పింది కన్నడ భామ రుక్మిణి వసంత్. సినీరంగ ప్రవేశం చేసిన అనతికాలంలోనే ఈ సొగసరి అగ్ర కథానాయికల్లో ఒకరిగా ఎదిగింది. ముఖ్యంగా 'కాంతార ఛాప్టర్-1' ఆమెకు పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్‌ని తీసుకొచ్చింది. తొలినాళ్లలో కన్నడంలో చేసిన 'సప్తసాగరదాచే ఎల్లో' ( తెలుగులో 'సప్తసాగరాలు దాటి') చిత్రం కెరీర్‌కు బ్రేక్‌నిచ్చింది. తాజా ఇంటర్వ్యూలో ఈ సినిమా ఛాన్స్ గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది రుక్మిణి వసంత్. ఈ సినిమా కాస్టింగ్ కాల్ ప్రకటన చూసి దర్శకుడికి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ చేశానని, పెద్దగా ఆశలేవీ పెట్టుకోకుండా చేసిన చిన్న ప్రయత్నం తన కెరీర్‌ను మలుపుతిప్పుతుందని అస్సలు ఊహించలేదని తెలిపింది. 'ఇన్‌స్టాగ్రామ్ ద్వారా నేను పంపించిన మెసేజ్‌కు దర్శకుడు హేమంత్ రావు రిప్లై ఇచ్చారు. ఆ తర్వాత మెయిల్ ద్వారా నా రెస్యూమ్ పంపించాను. అలా పెద్దగా ప్రయత్నాలేవీ లేకుండానే సినిమాలో నాయికగా ఛాన్స్ దక్కింది. అందుకే ఆ సినిమా నాకెప్పుడూ ప్రత్యేకం' అని చెప్పింది రుక్మిణి వసంత్. ప్రస్తుతం ఈ భామ తెలుగులో ఎన్టీఆర్ సరసన 'డ్రాగన్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్నది.

## ఇన్ స్టా రీల్స్ చూసి సినిమా ఛాన్స్..

"ఇరుముడి" చిత్రంలో మనమ్మ పాత్రతో తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న బాలనటి నక్షత్ర, తన సినీ ప్రయాణం, సెట్‌లో ఎదురైన అనుభవాలను ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఈ సినిమాలో నక్షత్ర పోషించిన మనమ్మ పాత్ర ఎంతగానో ప్రాణం పోసిందని, ఆమె లేకపోతే సినిమా ఇంత బాగా ఉండేది కాదని ఇంటర్వ్యూ ప్రారంభమైంది. నక్షత్ర ప్రస్తుతం తన విజయాన్ని ఆస్వాదిస్తున్నానని, తెలుగు ప్రేక్షకులనుండి లభించిన అపారమైన ప్రేమకు సంతోషంగా ఉన్నానని తెలిపారు. ఆమె చిరునవ్వు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుందని, సినిమాలో ఆమె నవ్వు తమకు చాలని వ్యాఖ్యాత అన్నారు. "ఇరుముడి" అవకాశం తనను ఎలా వరించిందో నక్షత్ర వివరించారు. ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తుండగా, దర్శకుడు ఆమె తల్లిని సంప్రదించారు. హైదరాబాద్‌లో ఆడిషన్ ఇచ్చి, మనమ్మ పాత్రకు ఎంపికయ్యారు. సినిమాలో ప్రారంభ సన్నివేశంలోని సంభాషణకు ఆడిషన్ ఇచ్చానని తెలిపారు. రవితేజ గారితో కలిసి పనిచేసిన అనుభవం గురించి మాట్లాడుతూ, ఆయన, దర్శకుడు, మరియు తెరపై తన తల్లిగా నటించిన ప్రియ మ్యామ్ ఎంతో సహకరించారని నక్షత్ర చెప్పారు. తనను నిజమైన కూతురిలా చూసుకున్నారని, వారితో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె అన్నారు. తెరపై తండ్రీకూతుళ్ల మధ్య ఉన్న బలమైన బంధం గురించి మాట్లాడుతూ, నిజ జీవితంలో తన తండ్రితోనూ అదే ప్రేమ ఉందని, అయితే తెరపై చూపినంత బలమైన అనుబంధం కాదని వివరించారు. తెలుగు భాషతో మొదట్లో ఎదురైన సవాళ్లను నక్షత్ర ప్రస్తావించారు. తనకు చిన్న చిన్న తెలుగు పదాలు అర్థమవుతాయని, కానీ మాట్లాడటం కష్టమని అన్నారు. సినిమా కోసం తన సంభాషణలకు డబ్బింగ్ తానే చెప్పుకున్నానని, ఒక ట్రాన్స్‌లేటర్ సహాయంతో మలయాళంలోకి అనువదించిన డైలాగులను చదివి నేర్చుకున్నానని తెలిపారు.







ఓనం సెలబ్రేషన్స్‌లో చీరకట్టులో... అనుపమా

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020